# ప్రజాపక్షం జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

ఆదివారం | 12 ఏప్రిల్, 2026 | పేజీలు : 08


## కష్టపడిన ప్రతీ కార్యకర్తకూ అండగా నిలుస్తాం




వివరాలు మెయిన్‌లో...

## మహాత్మ జ్యోతిబా పూలే ఆశయాలను ఆచరించాలి

### రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



**ప్రజాపక్షం/జగిత్యాల :** మహాత్మ జ్యోతిబా పూలే ఆశయాలను,ఆలోచనలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో శ్రీ మహాత్మ జ్యోతిబా పూలే 200వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, వయోవృద్ధులు, వికలాంగులు, ట్రాన్స్ జెండర్ సాధికారిత శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ లతో కలిసి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి, జ్యోతిబా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ఏప్రిల్ మాసం అంటేనే మహనీయుల మాసం అని అన్నారు. మహాత్మా జ్యోతిరావుపూలేవిద్యా విప్లవానికి నాంది పలికిన ఆయన మహిళల విద్యకు ప్రాధాన్యతనిస్తూ తొలి బాలికల పాఠశాలను స్థాపించారన్నారు. దేశంలోని అణగారిన వర్గాల కోసం మహాత్మా జ్యోతిరావు పూలే సమాజంలో సమానత్వం, విద్య, న్యాయం కోసం చేసిన కృషి ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చూపిన మార్గం ప్రస్తుత ప్రభుత్వానికి మార్గదర్శకమని వివరించారు. ప్రతి ఒక్కరూ మహాత్మా పూలే ఆలోచనలను ఆచరణలో పెట్టి సమాజంలో సమానత్వం నెలకొల్పడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి చేసిన సేవలు అమూల్యమని పేర్కొన్నారు. విద్యా విస్తరణ, మహిళల సాధికారత, సామాజిక సమానత్వం కోసం ఆయన చేసిన కృషి తరతరాలకు మార్గదర్శకమని అన్నారు.ప్రస్తుత తరంలో యువత పూలే ఆశయాలను అవలంబించి సమాజంలో మార్పు తీసుకురావాలని సూచించారు. జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూమహాత్మా జ్యోతిరావు పూలే సమాజంలో సమానత్వం, విద్యా ప్రాధాన్యత, మహిళల సాధికారత కోసం చేసిన కృషి అపారమని అన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చూపిన దారి నేటికీ ప్రాసంగికమైందని పేర్కొన్నారు. నేడు అమలు చేస్తున్న 33% మహిళా రిజర్వేషన్లు తీసుకురావడానికి అప్పటి సంస్కరణలే కారణమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లత,జగిత్యాల మున్సిపల్ చైర్మన్ సమిండ్ల వాణి, జిల్లా బి.సి వెల్ఫేర్ అధికారి సునీత,తదితరులు పాల్గొన్నారు.

## తెగుళ్ల దాడితో వరి రైతు విలవిల



**ప్రజాపక్షం / రెబ్బెన:**రెబ్బెన మండలంలో యాసంగి వరి పంటకు తెగుళ్లు ఆశించడంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. మొగిపురుగు, మెడ విరుపు వంటి తెగుళ్ల దాడి కారణంగా ఈసారి ఆశించిన దిగుబడి వచ్చేలా లేదని రైతులు వాపోతున్నారు. వాతావరణ మార్పులకు తోడు తెగుళ్ల ఉధృతి పెరగడంతో పంట ఎదుగుదల దెబ్బతిన్నదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంట ఆరంభ దశలోనే తెగుళ్లు సోకడంతో నివారణ కోసం ఇప్పటికే భారీగా మందులు పిచికారీ చేశామని, దీనివల్ల పెట్టుబడి భారం విపరీతంగా పెరిగిందని రైతులు తెలిపారు. కష్టపడి సాగు చేసినా చేతికి వచ్చే పంట దిగుబడి తగ్గే సూచనలు కనిపిస్తుండటంతో పెట్టిన పెట్టుబడి కూడా దక్కేలా లేదని ఆవేదన చెందుతున్నారు. తెగుళ్ల నివారణకు అధికారులు తగిన సూచనలు చేసి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

## మహిళా అక్షరాస్యతకు జ్యోతిబా పూలే ఎనలేని కృషి



### అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా

**ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్ :** మహిళా అక్షరాస్యతకు కృషి చేసిన మహోన్నత వ్యక్తి జ్యోతిబాపూలే అని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. జ్యోతిబాపూలే జయంతిని పురస్కరించుకొని శనివారం వినాయక్‌నగర్‌లో గల జ్యోతిబా పూలే విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళల కోసం సతీమణి సావిత్రి బాయి పూలే తో కలిసి మొట్టమొదటి పాఠశాలను నెలకొల్పిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. సమాజంలో మహిళలకు సమానత్వం, విద్య, న్యాయం కోసం జీవితాన్ని అంకితం చేసిన మహాయోధుడు అని అన్నారు. అణగారిన వర్గాలకు న్యాయం చేయాలనే లక్ష్యంతో సత్యశోధక్ సమాజాన్ని స్థాపించారన్నారు. ప్రధాని మోడీ కూడా మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ కల్పించారని గుర్తుచేశారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, బిజెపి ఓబిసి మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి స్వామి యాదవ్, కార్పొరేటర్లు జ్యోతి మురళి, మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## చదువును నమ్ముకుని ఉన్నతంగా ఎదగాలి



## అంబేద్కర్ జయంతి ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

**ప్రజాపక్షం/కరీంనగర్:**కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో ఈనెల 14న నిర్వహించే అంబేద్కర్ జయంతి ఉత్సవాలకు సంబంధించిన పోస్టర్ ను కలెక్టర్ చిత్ర మిశ్రా.. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, నగర మేయర్ శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, చైర్మన్ కోమటి రెడ్డి నరేందర్ రెడ్డి, అల్ఫోర్స్ విద్యా సంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డి, వివిధ సంఘాల నాయకులతో కలిసి ఆవిష్కరించారు. అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ సభాధ్యక్షులు ఎలుక ఆంజనేయులు, కార్యనిర్వాహక అధ్యక్షులు సుద్దాల లక్ష్మణ్, కాడే శంకర్, దామెర సత్యం, బోలుమల్ల సదానందం, ఈసరి రవికిరణ్, గంటల రేణుక, కొండ్రా స్వరూప, గోసికి అజయ్, గజ్జల ఆనందరావు పాల్గొన్నారు.

## రాజమల్లు కుటుంబానికి పరామర్శ

**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గట్టు సదయ్య తండ్రి గట్టు రాజమల్లు గత కొద్దిరోజుల క్రితం మృతిచెందగా మృతుడి దినకర్మ కార్యక్రమం శనివారం వారి స్వగృహంలో జరిపించగా ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్,మాజీ వార్డు సభ్యుడు ఆకోజు అశోక్ చారి, మూగ రవీందర్ హాజరై మృతుడి చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించి,రాజమల్లు మరణం పట్ల అశోక్ చారి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, ఆయన కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడి వెంట అశోక్ చారి వెంట గట్టు భూమయ్య, మూగ రవీందర్ తో పాటు తదితరులున్నారు.

## మృతుడి కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

**ప్రజాపక్షం/ముత్తారం:** ముత్తారం మండలం ఓడేడు గ్రామపంచాయతీ పరిధిలోని వెంకటేశ్వర పల్లికి చెందిన పూదరి రాజయ్య (85) సంవత్సరాలు గల వృద్ధుడు అనారోగ్యంతో మృతిచెందగా మృతుడి కుటుంబాన్ని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ పరమర్శించారు. మాజీ ఎమ్మె ల్యే వెంటా బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షు డు కిషన్ రెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకు లు మహేందర్, దామోదర్ గౌడ్, షేర్ స్వా మి,దాసరి రవీందర్ గౌడ్ తోపాటు ఉన్నారు.

## దేవోజీని కలిసిన కాంగ్రెస్ నాయకులు

**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం:** మావోయిస్టు సెంట్రల్ కమిటీ కార్యదర్శిగా పనిచేసిన తిప్పిరి తిరుపతి అలియాస్ దేవోజీ 42 సంవత్సరాల పాటు అజ్ఞాతంలో గడిపిన అనంతరం రెండు రోజుల క్రితం కోరుట్లలోని తన స్వగృహానికి చేరుకున్నారు. ఈ నేపథ్యంలో జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని డబ్బా గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు మాజీ ఉపసర్పంచ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ భూస రాజేశ్వర్, జానశంకర్‌లు కోరుట్ల పట్టణానికి వెళ్లి దేవోజీని కలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## పూలే జయంతి వేడుకలు హాజరైన మున్సిపల్ చైర్మన్




**ప్రజాపక్షం/జమ్మికుంట:**జమ్మికుంట పట్టణంలోని చాణక్య డిగ్రీ కళాశాల లో శనివారం శ్రీ మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ, శ్రీ మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేశాడన్నారు. 1873 సెప్టెంబరు 24న, పూలే తన అనుచరులతో కలిసి, దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులను పొందటానికి సత్యశోధక్ సమాజ్ (సొసైటీ ఆఫ్ సీకర్స్ ఆఫ్ ట్రూత్) ను ఏర్పాటు చేశారని అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పని చేసిన ఈ సంఘంలో అన్ని మతాలు, కులాల ప్రజలు కూడా చేరవచ్చని, లాగ్రేంజ్‌లోని సామాజిక సంస్కరణ ఉద్యమంలో పులే ఒక ముఖ్యమైన వ్యక్తిగా పరిగణించబడ్డాడు అతను, అతని భార్య సావిత్రిబాయి ఫులే భారతదేశంలో తొలి మహిళా విద్యకు మార్గదర్శకులు అతను మహిళలకు, తక్కువ కుల ప్రజలకు విద్యను అందించే ప్రయత్నాలకు ప్రసిద్ధి చెందారు. ఫులే బాలికల కోసం మొదటి పాఠశాలలను 1848లో పూణేలో ప్రారంభించారన్నారు. అతను వితంతువుల కోసం ఒక గృహాన్ని కూడా స్థాపించారని అలాంటి. వారి జయంతి జరుపుకోవడం కాదు వారి ఆశయాలను కూడా ముందుకు తీసుకెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చాణక్య డిగ్రీ కళాశాల యాజమాన్యం దబ్బెట రవీందర్, ప్రభాకర్, సదయ్య, రాము పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉపాధ్యాయుడి మరణం తీరని లోటు



**ప్రజాపక్షం/ముత్తారం:**పెద్దపల్లి జిల్లా ముత్తారం మం డలం పారుపల్లి ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా ప నిచేస్తున్న అంజయ్య గత కొన్ని నెలలుగా క్యాన్సర్ సంబంధిత వ్యాధితో హైదరాబాదులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికి త్స పొందుతూ శనివారం తుదిశ్వాస విడిచారు.ఆయన అకాల మరణంతో గ్రామంలో ఒకేసారి విషాదఛాయలు అలుముకున్నాయి.ఉపాధ్యాయ వృత్తిలో ఎంతోమంది విద్యార్థులను తీర్చిదిద్దిన అంజయ్య, విద్యా రంగంతో పాటు గ్రామ అభివృద్ధిలోనూ చురుగ్గా ఉండేవారు.ఆయన మరణం కేవలం కుటుంబానికే కాకుండా, మొత్తం గ్రామానికి, విద్యా రంగానికి తీరని లోటు అని సర్పంచ్ చొప్పరి సంపత్ అన్నారు. ఉపాధ్యాయుడు అంజయ్య మృతి పట్ల మండల విద్యాధికారి హరిప్రసాద్ తోపాటు ముత్తారం మండల వ్యాప్తంగా ఉన్న అన్ని గ్రామాల్లోని ప్రభుత్వ, ప్రవేట్ పాఠశాలలోని ఉపాధ్యాయులు, సర్పంచులు,గ్రామ పెద్దలు,తోటి ఉపాధ్యాయులు, విద్యార్థులు,రాజకీయ నాయకులు అంజయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన చేసిన సేవలను ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు.వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## ఆర్.జి-3, ఎ.పి.ఎ ఏరియాలో మహాత్మా జ్యోతిరావు పూలే వేడుకలు



**ప్రజాపక్షం/రామగిరి :** మహాత్మా జ్యోతిరావు పూలే 199 వ జయంతిని పురస్కరించుకొని రామగుండం3, అడ్రియా ల ప్రాజెక్ట్ ఏరియాల ఆధ్వర్యంలో శనివారం జయంతి వే డుకలు నిర్వహించరూ ముందుగా సెంటినరీ కాలనీ లోని మార్కెట్ కూడలి వద్ద గల మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం జిఎం కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమ ంలో మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.తదుపరి కేక్ కట్ చేసి అందరికి శు భాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా రామగుండం 3 ఏరీయా జనరల్ మేనేజర్ సుంకర. మధుసూదన్ అడ్యాల ప్రాజెక్టు ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక. నాగేశ్వరరా వు వారు మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే అణగారిన వర్గాల అభ్యున్నతితో పాటు, అంటరానితనం రూపుమాపడానికి అహర్నిశలు కృషి చేశారని, వారు సమాజాభివృద్ధి కోసం చేసిన సేవలు మరువలేనివని అన్నారు.ఆ రో జుల్లోనే బాలికల కోసం ప్రత్యేక పాఠశాలలు నెలకొల్పి మ హిళా విద్యాభివృద్ధికి కృషి చేశారని అన్నారు. వారి ఆశయాలకు అనుగుణంగా పని చేస్తూ, వారి బాటలో నడవాలన్నా రు.ఎస్వోటు జిఎం బి.వి.సత్యనారాయణ, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం.రామచంద్రరెడ్డి,కోట ర వీందర్ రెడ్డి,ఏరియా అధికారుల సంఘం అధ్యక్షుడు కోల శ్రీనివాస్, బిసి ఉద్యోగుల సంఘం నాయకులు కె.ఐ లయ్య, బెల్లం శ్రీనివాస్, ఒబిసి ఉద్యోగుల సంఘం నాయకులు నాగెల్లి సాంబయ్య, ఇసంపెల్లి రమేష్, ఏరియా ఇంజినీర్ సుధాకర్ రెడ్డి,ప్రాజెక్ట్ ఆఫీసర్ ప్రవీణ్ వి ఫాటింగ్,విభాగాల అధిపతులు బి.టి.మురళీ కృష్ణ,రాజారెడ్డి,రాజేంద్ర కు మార్, సి.జె.సురేఖ, రవి చరణ్, సునీల్ ప్రసాద్, తోపాటు ఇతర అధికారులు, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

## అసమానతలు లేని సమాజం కోసం ఉద్యమిస్తాం

### సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి



**ప్రజాపక్షం/జమ్మికుంట:**మహాత్మ జ్యోతిబాపూలే స్ఫూర్తితో అసమానతలు లేని సమాజం కోసం ఉద్యమిస్తామని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి అన్నారు. అంతరాలు లేని, దోపిడీ లేని, నవ సమాజం కోసం ప్రజలు ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. శనివారం మహాత్మ జ్యోతిబాపూలే 199వ జయంతి సందర్భంగా జమ్మికుంట మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో పూలే విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమాజంలో అణగారిన జాతులకు విద్య అందడం కోసం పూలే జరిపిన ఆత్మగౌరవ పోరాటం మరువలేనిదని అన్నారు. సమాజంలో అగ్రకుల ఆధిపత్యానికి వ్యతిరేకంగా ఎన్నో అవమానాలు, ఆటంకాలు, ఇబ్బందులు ఎదురైన బలహీన వర్గాలకు విద్యను అందించడం కోసం తన జీవితాన్ని ధారాపోశారన్నారు. తన భార్యతో కలిసి దేశంలోనే మొట్టమొదటి మహిళా పాఠశాలను ప్రారంభించి నాటి కుల ఆధిపత్య ఉన్మాదులకు సవాలు విసిరిన ధైర్యశీలీ అని కొనియాడారు. జ్యోతిబాపూలే స్ఫూర్తితో జనాభా ప్రాతిపాదికన బీసీలకు 52 శాతం రిజర్వేషన్లను చట్టబద్ధత కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు ప్రజలు ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొప్పుల శంకర్, వేల్మారెడ్డి రాజిరెడ్డి, మండల నాయకులు జక్కుల రమేష్ యాదవ్, గేరా రాజకుమారి, మదనయ్య, కిరణ్, రాజు, సాయికుమార్ పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభం

**ప్రజాపక్షం/జమ్మికుంట:**జమ్మికుంట పురపాలక సంఘం పరిధిలోని ధర్మారం గ్రామంలో బాలవికాస మహిళా సభ్యురాలు కందికట్ల పద్మ ఆధ్వర్యంలో శనివారం చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా బాలవికాస జమ్మికుంట సెంటర్ మేనేజర్ పబ్బు సులోచన మాట్లాడుతూ వేసవిలో బాటసారుల దాహార్తి తీర్చడానికి పద్మ ముందుకు రావడం అభినందనీయమైనదని ఆమె కొనియాడారు. ప్రతి ఏటా వేసవి ప్రారంభానికి ముందు బాల వికాస ఆధ్వర్యంలో చలివేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని ఈ సంవత్సరం బాలవికాస కార్యక్రమాలను కొనసాగిస్తున్న ఏరియాలలో 136 గ్రామాలలో ఈ చలివేంద్రాలను ప్రారంభిస్తున్నామని ఆమె అన్నారు. ఈ కార్యక్రమాలను విజయవంతం చేయడానికి దాతలు విరివిగా ముందుకు రావాలని ఆమె కోరారు. ఈ సందర్భంగా దాత కందికట్ల పద్మ మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల నుండి చలివేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నాను. ఇలా చేయడం నాకు చాలా సంతోషంగా బాటసారిల యొక్క దాహం తీర్చడం నాకు ఒక వరం లాగా అనిపిస్తుందని ఆమె అన్నారు. ఈ సందర్భంగా ఒకటవ వార్డు కౌన్సిలర్ పోలు దివ్య మాట్లాడుతూ, ఈ వేసవిలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం చాలా గొప్ప విషయం అని బాటసారుల దాహార్తి తీర్చడానికి ఇదొక గొప్ప కార్యక్రమమని, పద్మలాంటి వాళ్లు ముందుకు రావాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో బాలవికాస కోఆర్డినేటర్లు కే సుమలత, ఏ స్వాతి, ఆసియా, బాలవికాస సభ్యులు పాల్గొన్నారు.

## ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రం ఏర్పాటు: సర్పంచ్

**ప్రజాపక్షం/ముత్తారం :** ఎండలు మండిపోతున్న నేపథ్యంలో ప్రయాణికులు, బాటసారుల దాహార్తిని తీర్చడానికి ఓడేడ్ గ్రామ సర్పంచ్ చొరవ తీసుకున్నారు. శనివారం ముత్తారం మండలంలోని ఓడేడు బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన ఉప సర్పంచ్ దాసరి ప్రశాంత్ గౌడ్ తో కలిసి సర్పంచ్ కవిత కిషన్ రెడ్డి చలివేంద్రాన్ని ప్రారంభించారు.అనంతరం వారు మాట్లాడుతూవేసవి తాపం దృష్ట్యా ప్రజలు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ తెలిపారు. ప్రతిరోజూ ఇక్కడ చల్లని, స్వచ్ఛమైన త్రాగునీరు అందుబాటులో ఉంటుందని, ప్రజలు,ప్రయాణికులు ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దాసరి ప్రశాంత్ గౌడ్, గ్రామపంచాయతీ కార్యదర్శి రాజేందర్,వార్డు సభ్యులు నరెండ్ల రమేష్, దాసరి దామోదర్ గౌడ్, గ్రామపంచాయతీ సిబ్బంది తోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు. ఖమ్మంపల్లిలో మహాత్మ జ్యోతిరావ్ పూలే జయంతి వేడుకలను పురస్కరించుకొని ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ నక్క రాజేశ్వరి రాజయ్య ఆధ్వర్యంలో వేడుకలను పురస్కరించుకొని గ్రామంలోని భూలక్ష్మి ప్రధాన చౌరస్తా వద్ద చలివేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు రమేష్, మల్లేశ్వరి,శ్రీశైలం, రాజేశ్వరి,సమ్మయ్య ఉన్నారు.

## జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా దినేష్ ప్రమాణ స్వీకారం



**ప్రజాపక్షం/బీర్‌పూర్:** జగిత్యాల జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన సంగనభట్ల దినేష్‌కు బీర్ పూర్ మండల సర్పంచుల పోరం అధ్యక్షులు రాజగోపాల్ రావు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.జగిత్యాల పట్టణంలోని సుమంగళి గార్డెన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో వారు పాల్గొని దినేష్‌ను అభినందించారు. ఈ సందర్భంగా రాజగోపాల్ రావు మాట్లాడుతూ దినేష్ నాయకత్వంలో జిల్లాలో గ్రంథాలయ వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ డిజిటల్ లైబ్రరీలు, ఈరిసోర్సులు ఏర్పాటు చేయాలని, బీర్పూర్ మండలంలోని గ్రామీణ ప్రాంతాల్లో కూడా గ్రంథాలయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని గ్రామాలలో గ్రంథాలయ ఏర్పాటుకు తగిన నిధులు ఏర్పాటు చేయాలని కోరారు. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువత కోసం ప్రత్యేక పుస్తకాలు,మార్గదర్శక సదస్సులు ఏర్పాటు చేస్తూ, వినూత్న కార్యక్రమాలతో జగిత్యాల జిల్లాను రాష్ట్రానికే ఆదర్శంగా నిలపాలని కోరాడు.ఈ కార్యక్రమంలో షెడ్యూల్ కులాల అభివృద్ధి, గిరిజన సంక్షేమం, వికలాంగుల, సీనియర్ సిటిజన్స్ మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ గారు, ప్రభుత్వ విప్పు ఆది శ్రీనివాస్ ,జగిత్యాల శాసనసభ్యుల సంజయ్ కుమార్ ,జగిత్యాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు గాజంగి నందయ్య ,కోరుట్ల శాసన సభ ఇంచార్జ్ కాంగ్రెస్ జువ్వాడ నరసింగరావు ,మాజి గ్రంథాలయ చైర్మన్ చంద్ర శేఖర్ గౌడ్ మరియు ముఖ్య నాయకులు,పాల్గొన్నారు.

# మహనీయులను అర్థం చేసుకుంటేనే చరిత్ర సృష్టిస్తాం

## మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మదూకర్

**ప్రజాపక్షం/రామగిరి :**అట్టడుగు వర్గాల కోసం ఆనాడే ఆలోచన చేసిన మహనీయులను అర్థం చేసుకోకపోతే చరిత్ర సృష్టించలేమని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. మహనీయుల మాసోత్సవాల్లో బాగంగా రామగిరి మండలం సెంటనరీ కాలనీలో మహాత్మ జ్యోతిరావుపూలే విగ్రహానికి దీక్షాపరులతో కలిసి ఆయన పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులను చూడకపోయినా చిన్నప్పటి నుంచే న్యాయబద్ధంగా సమాజం కోసం భవిష్యత్ కోసం అనేక నిర్ణయాలు తీసుకున్నట్లు చెప్పారు. 1998లో తనకు అవమానం అంటే అర్థం అయిందని, దౌర్జన్యం, గుండాయిజం అంటే మంథనిలోని క్రీడామైదానంలో చూశానని తెలిపారు. ఎక్కడి నుంచే క్రికెట్ చూసేందుకు వచ్చి గ్రౌండ్‌లో నడుచుకుంటూ వెళ్తున్న ఓ వ్యక్తిని మంథనికి చెందిన మరో వ్యక్తి మధ్యలో ఆపి కొడుతుంటే చూసి ఇంత అన్యాయమా అని బాధలో ఆలోచన చేసి అవమానం బానిసత్వాన్ని రూపుమాపేందుకు నియోజకవర్గంలో యుద్ధం మొదలుపెట్టానని అన్నారు. మహాత్మ జ్యోతిబా పూలే, డా బీఆర్ అంబేద్కర్‌ల గురించి 2011లో శంకర్‌లాల్ ద్వారా తెలుసుకుని అర్థం చేసుకుని ఆనాటి నుంచి ఇప్పటి వరకు వారి ఆశయాల కోసం పనిచేస్తున్ననని అన్నారు. తాను ఎమ్మెల్యేగా ఓడిపోయిన తర్వాతనే మహనీయులను వాడుకుంటున్నరని మాట్లాడుకుంటున్నారని, కానీ 2014లో ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత 2015లోనే జ్యోతిబా పూలే క్యాంస విగ్రహం ఆవిష్కరణ చేశామని, రాష్ట్రంలో కాంస్య విగ్రహం ఏర్పాటు చేయడం ఇక్కడే మొదటిదని ఆయన అన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన మరుసటి సంవత్సరం నుంచే మహనీయుల మాసమని ప్రచార కర్యక్రమం నిర్వహించినట్లు ఆయన గుర్తు చేశారు. చాలా మంది ఇప్పటి వరకు అనుకుంటూనే ఉన్నరని మహనీయుల గురించి ఎంత చెప్పినా పుట్ట మధు ఓడిపోయాడని చులకనగా చూస్తూ అపహాస్యం చేస్తున్నరని, కానీ మహాబారతంతో అర్జునిడి లక్ష్యం ఏవిధంగా ఉంటుందో అదే విధంగా తనకు అంతిమ విజయం కన్పిస్తుందన్నారు. ఓటమిలో కూడా గెలుపును చూశానన్నారు. మహనయుల చరిత్ర చెప్తున్నం కనుకనే నిన్నటి వరకు ఉచితంగా ఓట్లు దండుకుని గెలిచిన మంథని ఎమ్మెల్యే ఈనాడు వేయి రూపాయలుపెట్టి ఓట్లు కొంటున్నాడని అయన అన్నారు. ఆనాడు కాన్సీరాం పదే పదే ప్రభుత్వాలను కూలదోస్తున్నరని అడిగితే ఎన్నిసార్లు ఎన్నికలకు వస్తే అన్నిసార్లు నా సమాజానికి పైసలు వస్తయని సంతోషపడ్డడని, అలాగే ప్రస్తుతం తాను సంతోషపడుతున్నానని అన్నారు. పదేండ్లు మనం అధికారంలో ఉన్నం ఓసీలకు, మన కులాలకు వ్యతిరేకమని కొందరు పిచ్చికుతలు కూస్తున్నరు కానీ పదేండ్లలో ఏ ఒక్క అగ్రవర్ణాన్ని ఇబ్బంది పెట్టని చరిత్ర చూపామన్నారు. ఈనాడు సమాజం ద్వంసమైతాందని, లారీల కింద పడి చనిపోయిన వారిని ఆ కుటుంబం రాకముందే పోస్టుమార్టం రూంలో పడేస్తున్నరని ఆవేదన వ్యక్తం చేశారు. ఏ కులాలకు వ్యతిరేకం కాదని, మహాత్మపూలే, అంబేద్కర్‌లాంటి మహనీయుల పోరాటానికి అగ్రవర్ణాలే బ్యాక్ గ్రౌండ్‌గా నిలిచారని, పోరాటం చేసే ప్రతి వ్యక్తికి బ్యాక్ గ్రౌండ్ ఉండి ముందుకు నడిపిచ్చిన వాళ్లు అగ్రవర్ణాలే అని అన్నారు. వందల సంవత్సరాల ముందు నుంచి చైతన్యవంతులు, ఆలోచన పరులు, సమాజాన్ని మేలుకొలుపాలనే వారు ఉంటరని, ఆనాడు పూలేకు అంబేద్కర్‌కు సహకారం చేసింది బ్రాహ్మణులేనని, తనకు ఈనాడు సహకారం అందించేది బ్రాహ్మణులే అని అన్నారు. గతం నుంచి ప్రభుత్వాలు ఎన్ని పథకాలు ఇచ్చినా, ముందుకు తీసుకెళ్లాలని ఆశించినా వెనుకబడే ఉన్నామని దానికోసమే ఈ పోరాటమన్నారు. మంథని నియోజకవర్గంలో ప్రస్తుత ఎమ్మెల్యే మన సమాజం గురించి ఏనాడు ఆలోచన చేయలేదని, నియోజకవర్గ అభివృద్ధి కోసం ఆలోచన చేయలేదన్నారు. రాజ్యాంగం ఎప్పుడైతే మనకు అర్థం అయిందో, ఎప్పుడైతే ఏ విధంగా దేశాలు ముందుకు వెళ్తున్నయ్, నియోజకవర్గాలు ముందుకెళ్తయో అర్థం కావడం మూలంగానే వాళ్ల గురించి మాట్లాడుతున్నామే కానీ వాళ్లతో భూమస్యలు లేవు కుటుంబపంచాయతీ లేదు, ఆస్తుల సమస్యలేదని కేవలం మా ఓట్లు వేసుకున్న మీరు మా గురించి మా సమాజం గురించి ఎందుకు ఆలోచన చేయడం లేదనే పోరాటం చేస్తున్నామన్నారు. ఓడేడ్ గ్రామంలో ఓ యువకుడు స్టాఫ్ట్‌వేర్ ఉద్యోగం నుంచి తొలగించడంతో తీవ్ర మనస్థాపానికి గురై తన కుటుంబానికి అండగా నిలువలేకపోతున్నానని చనిపోయాడని, అందుకు కారణం మనం ఓటు వేసి గెలిపించిన నాయకులు కాదా అని ప్రశ్నించారు. దీనిపై ప్రశ్నించే తత్వం రాకపోతే వెనుకబడే ఉంటామన్నారు. అలాగే ఎస్పీలను ప్రేమించకుండా కలుపుకుని పోనంత వరకు మనం కిందకే పోతామన్నారు. ప్రతి బీసీ పూలే చరిత్ర వినాలని ఆయన పిలుపునిచ్చారు. ఆనాడు పూలేను గురువుగా స్వీకరించి అర్థం చేసుకున్నడు కనుకనే అంబేద్కర్ అంత గొప్పవాడయ్యారన్నారు. బీసీలు మహనీయుల చరిత్రను అర్థం చేసుకోవాలని, ఆ దిశగానే తన పోరాటం కొనసాగుతుందని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.

## నిరుపేద యువతికి అండగా ‘అమ్మా చారిటబుల్ ట్రస్ట్

**ప్రజాపక్షం/మెట్‌పల్లి :** మెట్‌పల్లి మండలం మేడిపల్లి గ్రామానికి చెందిన బిచ్చలా అంకిత వివాహానికి ‘అమ్మా చారిటబుల్ ట్రస్ట్’ సభ్యులు సహాయం అందించారు. తండ్రిని కోల్పోయి పేదరికంలో ఉన్న అంకిత పరిస్థితిని గ్రామస్థులు ట్రస్ట్ దృష్టికి తీసుకురాగా, స్పందించిన ట్రస్ట్ సభ్యులు వివాహానికి అవసరమైన సహాయం అందజేశారు.ఈ సందర్భంగా 120 మంది భోజనానికి సరిపడా బియ్యం, ఇతర నిత్యావసర సరుకులు అందించడంతో పాటు పెళ్లికూతురికి పట్టు చీరను బహూకరించారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షుడు పుల్ల శ్రీనివాస్ గౌడ్, శ్రీగద్దె రత్నాకర్, తారి రాజశేఖర్, చాకలి శంకర్, తరి లింగం, కుడిక్యాల సతీష్,తదితరులు , గ్రామస్థులు పాల్గొన్నారు.

## బార్ ప్రెసిడెంట్, సెక్రటరీకి మీడియేషన్ టీమ్ సత్కారం

**ప్రజాపక్షం/మెట్‌పల్లి :** ఇటీవల నూతనంగా ఎన్నికైన మెట్‌పల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఏలేటి రాంరెడ్డి, జనరల్ సెక్రటరీ నల్ల రాజేందర్‌లకు మీడియేషన్ టీమ్ ఆధ్వర్యంలో శనివారం శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా బార్ అధ్యక్షుడు ఏలేటి రాంరెడ్డి మాట్లాడుతూ, మీడియేషన్ టీమ్‌కు తన వంతు ప్రోత్సాహం, సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మీడియేషన్ టీమ్ కోఆర్డినేటర్లు ఒజ్జెల శ్రీనివాస్,బక్కూరి రమేష్,తునికి వేణుగోపాల్,పసునూరి శ్రీనివాస్, పాల్గొన్నారు.

## కొండగట్టులో భక్తుల రద్దీ

**ప్రజాపక్షం/మల్యాల :** జగిత్యాల జిల్లా మల్యాల మండలం ప్రసిద్ధ పుణ్య క్షేత్రం కొండగట్టు ఆంజనేయ స్వామి దేవస్థానంలో శనివారం భక్తుల రద్దీ కొనసాగింది.రెండవ శనివారం,ఆదివారం వరుస సెలవులు రావడంతో ఆలయ పరిసరాలు భక్తుల తాకిడితో కిట కిట లాడింది.ఉదయం నుండే భక్తులు కొండపైకి చేరుకొని పుష్కరిణిలో స్నానం ఆచరించి స్వామీ వారిని దర్శించుకొని తమ మొక్కులు చెల్లించుకున్నారు.భక్తుల సౌకర్యర్థం ఈవో అన్ని ఏర్పాట్లు చేశారు.

## సంత్ గురు రవిదాస్ మహారాజ్ 650వ జయంతి క్యాలెండర్ ఆవిష్కరణ



**ప్రజాపక్షం/మెట్‌పల్లి :**మెట్‌పల్లి పట్టణంలోని మోచి సంఘ భవనంలో సంత్ గురు రవిదాస్ మహారాజ్ 650వ జయంతి సందర్భంగా క్యాలెండర్ మరియు పుస్తకాలను ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం సామాజిక సమరసత అఖిలభారత కళా విభాగం కన్వీనర్ అప్పల ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా అప్పల ప్రసాద్ మాట్లాడుతూ సంత్ రవిదాస్ మహారాజ్ బోధనలు సమానత్వం, మానవత్వానికి ప్రతీకగా నిలిచాయని తెలిపారు.ఆయన సందేశాలు నేటి సమాజానికి ఎంతో అవసరమని, సోదరభావం మరియు సేవాభావంతో జీవించిన మహనీయుడని కొనియాడారు.చర్మకార వృత్తిని ఆచరిస్తూనే భగవన్నామ స్మరణలో నిమగ్నమై, శైవ–వైష్ణవ భేదం లేకుండా అందరిలోనూ భగవంతుడిని చూసిన మహాత్ముడిగా రవిదాస్ నిలిచారని పేర్కొన్నారు. ఆయన జీవితం త్యాగానికి, సేవకు నిదర్శనమని అన్నారు.ప్రజలు ఆయన జీవిత చరిత్రను తెలుసుకోవాలనే ఉద్దేశంతో ఈ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించామని తెలిపారు.ఈ కార్యక్రమంలో విహెచ్‌పి నాయకులు మర్రి భాస్కర్, బెజ్జారపు మురళి, జోగ జగదీశ్వర్, మోచి సంఘ గౌరవ అధ్యక్షుడు చింతకింది భూమయ్య, పట్టణ అధ్యక్షుడు బైరి రాజేశ్వర్, గౌరవ సలహాదారు బొర్రోల్ల నారాయణ, ఉపాధ్యక్షుడు బొర్రోల్ల ప్రకాష్, ప్రధాన కార్యదర్శి బైరి శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు సొందరికారి శ్రీనివాస్, ప్రసాద్, రాజేష్, ఆంజనేయులు, శ్యామ్,తదితరులు పాల్గొన్నారు.

## ఆధునిక యుగ వైతాళికుడు మహాత్మా జ్యోతిరావు పూలే

**ప్రజాపక్షం/కోరుట్ల :** మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి ప్రతి సంవత్సరం ఏప్రిల్ 11న జరుపుకుంటారు. ప్రముఖ భారతీయ సంఘ సంస్కర్త, కుల వ్యతిరేక ఉద్యమకారుడు,విద్యావేత్త అయిన పూలే, 1827 ఏప్రిల్ 11న మహారాష్ట్రలో జన్మించారు. మహిళల విద్య, దళిత, బహుజన వర్గాల హక్కుల కోసం ఆయన చేసిన కృషికి గాను మహాత్మా బిరుదు పొందారు.కోరుట్ల పట్టణంలోని సి ప్రభాకర్ స్మారక భవన్ సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి చెన్న విశ్వనాథం మాట్లాడుతూ వందేండ్లకు పూర్వమే సామాజిక న్యాయం కోసం పోరాడిన గొప్ప వ్యక్తి మహాత్మా పూలే అణచివేతకు గురి అయిన బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఆత్మస్థైర్యం కల్పించి వారి సాధికారత కోసం కృషి చేసిన మహనీయుడు మహాత్మా పులే అని అన్నారు.ఈ కార్యక్రమంలో చెన్న విశ్వనాథం, రాస భూమయ్య, భూ పెల్లి నాగేష్,రాచకొండ పెద్ద దేవయ్య, న్యాయమూర్తి శేఖర్,సుతారి రాములు,ముజాహిద్,పేట భాస్కర్ చింతభూమేశ్వర్, ఎండి సమీర్,తదితరులు పాల్గొన్నారు.

## శ్రావణ్‌ది ముమ్మాటికి ప్రభుత్వ హత్యే

### మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్



**ప్రజాపక్షం/ముత్తారం :**శ్రవణ్ మరణానికి ముమ్మాటికి ప్రభుత్వ హత్యేనని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ తెలిపారు.పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం ఓడేడు (వేంకటేశ్వర పల్లి) గ్రామానికి చెందిన మారెల్లి శ్రావణ్ సాఫ్ట్వేర్ ఉద్యోగం పోయి మనస్థాపంతో ఆత్మహత్య చేసుకున్న శ్రవణ్ పార్థివదేహానికి మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ పూలమాలవేసి నివాళులర్పించి, అంత్యక్రియల్లో పాల్గొని మృతుడి కుటుంబాన్ని ఓదార్చారు.అనంతరం మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ మాట్లాడుతూ మంథని నియోజకవర్గంలో ఉన్న ఎమ్మెల్యే, మ్యానిఫెస్టో కమిటీ చైర్మన్ గా ఉండి నిరుద్యోగులకు ఎలాంటి ఉపాధి కల్పించకపోవడం బాధాకరమని అన్నారు. మారెల్లి శ్రావణ్ హైదరాబాదులో ఉద్యోగం చేస్తూ గత 6 నెలలుగా సాఫ్ట్వేర్ ఉద్యోగం కోల్పోయి ఎలాంటి ఉద్యోగం రాకపోవడంతో మనస్థాపానికి చెందిన శ్రావణ్ ట్యాంక్ బండ్ (హుస్సేన్ సాగర్)లో దూకి ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమన్నారు.రాష్ట్ర ప్రభుత్వం యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో విఫలం అయిందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ ఆరోపించారు. మంథని నియోజకవర్గంలో శాసనసభ్యులు, మేనిఫెస్టో కమిటీ చైర్మన్ గా ఉన్న శ్రీధర్ బాబు మేనిఫెస్టో రాసినప్పుడు సంవత్సరానికి రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తానని హామీ ఇచ్చి రెండు సంవత్సరాలు గడిచిన కూడా కనీసం రెండు ఉద్యోగాలు కూడా ఇవ్వకుండా యువకుల చావులకు మంత్రి శ్రీధర్ బాబు, కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రధాన కారణం అన్నారు.శ్రావణ్ ఆత్మహత్యకు కారణం ప్రభుత్వమేనని అయన మండిపడ్డారు.బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి, పిఏసిఎస్ మాజీ చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, పూదరి మహేందర్, ఎర్రవెల్లి పాపారావు, షేర్ స్వామి, సదానందం తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న యువత బాధిత కుటుంబానికి భరోసా

**ప్రజాపక్షం /పెగడపల్లి :** మండలంలోని రాజారాంపల్లి గ్రామానికి చెందిన నగావత్ బలరాం నాయక్ మృతి వారి కుటుంబంలో తీరని లోటును మిగిల్చింది. నిరుపేద స్థితిలో ఉన్న ఆ కుటుంబాన్ని ఆదుకునేందుకు గ్రామ యువత ముందుకు రావడం వారి ఐక్యతను చాటిచెప్పింది. బలరాం నాయక్ మరణంతో దిక్కుతోచని స్థితిలో ఉన్న కుటుంబానికి అండగా నిలవాలని నిర్ణయించుకున్న లంబాడి యూత్ సభ్యులు మరియు గ్రామస్తులు కలిసి విరాళాలు సేకరించారు. సేకరించిన 50,000 (యాభై వేల రూపాయల) నగదును గ్రామ సర్పంచ్ ఇస్లావత్ రమేష్ నాయక్, వార్డు సభ్యులు మరియు యువత కలిసి మృతుడి కుమార్తె కళ్యాణికి అందజేశారు. ఈ చిన్నపాటి సహాయం ఆ కుటుంబానికి కొండంత ధైర్యాన్ని ఇచ్చింది.గ్రామ సమాజంలో ఉన్న సహకారం, పరస్పర మద్దతుకు ఈ కార్యక్రమం ఒక మంచి ఉదాహరణగా నిలుస్తుందని సర్పంచ్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తిరుపతి నాయక్, శేఖర్ నాయక్, రాజేష్ నాయక్, సంతోష్ నాయక్, రాములు నాయక్,రాజేశం నాయక్, భాస్కర్ నాయక్, ఎన్. రమేష్ నాయక్,ఆంజనేయులు నాయక్,అజయ్ నాయ క్,ఇంద్ర నాయక్, తిరుపతి నాయక్,అశోక్‌నాయక్,రాజేందర్‌నాయక్ఇతరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలకు వాటర్ ప్యూరిఫైయర్ విరాళం

**ప్రజాపక్షం/గొల్లపల్లి :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని రాఘవపట్నం గ్రామానికి చెందిన గరిగంటి అనిల్ మృతి చెందాడు . తోటి స్నేహితుడు మరణించినా తన స్నేహితుల గుండెల్లోనూ చేసే సేవా కార్యక్రమాల్లోనూ తోటి స్నేహితుడు జీవించే ఉంటాడని చాణక్య హైస్కూల్ 20172018 పదవ తరగతి బ్యాచ్ కు చెందిన తోటి మిత్రులు నిరూపించారు. అకాల మరణం చెందిన తమ తోటి మిత్రుడు గరిగంటి అనిల్ జ్ఞాపకార్థం స్థానిక ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల కోసం 2017 18 బ్యాచ్ పదవ తరగతి మిత్రులందరూ కలిసి శనివారం ,సర్పంచ్ కాసారపు భవాని అరవింద్ గౌడ్ చేతుల మీదుగా వాటర్ ప్యూరిఫైయర్‌ను విరాళంగా అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ కాసారపు భవాని అరవింద్ మాట్లాడుతూ స్నేహితుడిపై ఉన్న మమకారాన్ని ఇలా పదిమందికి ఉపయోగపడే సేవా కార్యక్రమంగా మార్చడం చాలా గొప్ప విషయమని కొనియాడారు.పాఠశాల విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీరు అందించడం ద్వారా గరిగంటి అనిల్ పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందని, విద్యార్థుల ఆరోగ్యానికి ఎంతో దోహదపడుతుందని వారు పేర్కొన్నారు.తోటి పదవ తరగతి మిత్రులు మాట్లాడుతూ.. తమ స్నేహితుడు అనిల్ జ్ఞాపకార్థం పాఠశాల విద్యార్థులకు ఏదైనా మేలు చేయాలనే ఉద్దేశంతో అందరం కలిసి ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. మా మిత్రుడు అనిల్ భౌతికంగా దూరమైనా,మా మధ్య లేకపోయినా ఇలాంటి కార్యక్రమాల ద్వారా వారి జ్ఞాపకాలు ఎప్పుడూ మా మదిలోనే ఉంటాయని ఎల్లప్పుడూ తమతోనే ఉంటాడని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రకళ, సుమిత్ర ,ఉపాధ్యాయ బృందం, గరిగంటి తిరుపతి కుటుంబ సభ్యులు,కాసారపు భవాని అరవింద్ గౌడ్,ఉప సర్పంచ్ సిరవేణి రవి, మాజీ సర్పంచ్ బుర్ర తిరుపతి, రాజిరెడ్డి, అంజయ్య, 201718 బ్యాచ్ పదవ తరగతి మిత్రులు గ్రామ ప్రముఖులు ,తదితరులు పాల్గొన్నారు.

# పూలే ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలి







**ప్రజాపక్షం/చిగురుమామిడి:**సమాజంలో కుల వివక్ష, అంటరానితనంపై ఉద్యమించి బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం ఉద్యమించిన గొప్ప సంఘ సంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే అని హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి అన్నారు. శని వారం మండలంలోని ఉల్లంపల్లి, సుందరగిరి గ్రామాల్లో జ్యోతిరావుపూలే జయంతిఉత్సవాలను ఆయా గ్రామాల సర్పంచులు జంగ శిరీష వెంకటరమణారెడ్డి, అలువాల శంకర్‌ల ఆద్వర్యంలో పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ సంధరగా మహాత్మా జ్యోతిరావుపూలే, సావిత్రి బాయి పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. జోతిరావు పూలే అణగారిని వర్గాల అభ్యున్నతికి, మహిళా విద్య ప్రోత్సాహానికి చేసిన కృషిని వివరించారు. కుల వివక్ష నిర్మూలను వారు చేసిన పోరాటం సమాజానికి మార్గదర్శ కంగా నిలిచిందన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ ముద్ద సాని రమేష్, ఎస్సై పృథ్వీధర్ గౌడ్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు మార్క రాజు కుమార్ గౌడ్, సర్పం చులు కాటం సంపత్ రెడ్డి, కొంకట మౌనిక, ఉపసర్పం చులు మెడబోయిన రాజు, కానవేని జితేందర్, మాజీ జడ్పి టిసి గీకురు రవీందర్, మాజీ సర్పంచ్ శ్రీమూర్తి రమేష్, అంబేద్కర్ సంఘం రాష్ట్ర నాయకులు సాంబారి కొము రయ్య, కాంగ్రెస్ నాయకులు చిట్టుమల్ల రవీందర్, ఓయూ జేఏసీ చైర్మన్ గంపాల శ్రీనివాస్, కానవేని శివకుమార్, ఎల గందుల లక్ష్మ ణ్ తదితరులున్నారు.

**చొప్పదండి:**మహాత్మాజ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలను ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆద్వర్యంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. జయంతి వేడుకల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్ వడ్లూరి సరిత శ్రీనివాస్ మాట్లా డుతూ సమాజంలోని అసమానతలపై పోరాడి మహిళా విద్య అభివృద్ధి కొరకు తన బార్య పూలేకు విద్య నేర్పి పాఠ శాలలు ఏర్పాటు చేసిన గొప్ప మహనీయుడని కొనియా డారు. మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్, మండల అధ్యక్షుడు కడారి గంగరాజు, ప్రధాన కార్యదర్శి కల్లెపల్లి అరవింద్, పట్టణ ప్రధాన కార్యదర్శి చింటూ, కౌన్సిలర్లు చిల్ల అర్చన శ్రావణ్, కనుమల్ల రాజశేఖర్, వడ్లూరు అనూష శ్యాం, కొత్త సుమలత గంగారెడ్డి, రాజన్నల రాజు, గుర్రం సుజిత్ రెడ్డి, పిట్టల వెంకటేష్, ముద్దం రాజేశ్వరి తిరుపతి గౌడ్, జిట్ట వంగ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

**ఇబ్రహీంపట్నం :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంతో పాటు డబ్బా, వర్షకొండ గ్రామాల లో శనివారం మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. డబ్బా గ్రామంలో మత్స్య కార్మి కులు సొసైటీ చైర్మన్ సల్వాల రాజేశ్వర్ ఆధ్వర్యంలో జ్యోతి రావు పూలే 199 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాల వేశారు. ఆయన చేసిన సేవలను గుర్తు చేస్తూ ఆయన ఆశయాలను కొనసాగించా లని కొనియాడారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ పుప్పాల లక్ష్మి మహేష్, ఉపసర్పంచ్ రాపల్లి మహేష్ పాల్గొని విగ్రహానికి పూలమాలలు వేసి జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం ముదిరాజ్ సంఘ భవనంలో సర్పంచ్ గా గెలిచిన పుప్పాల లక్ష్మి మహేష్ లను, ఉప సర్పంచ్ రాపల్లి మహేష్, వార్డు సభ్యుడు బైండ్ల విశాలు ను ముదిరాజ్ కులస్తులు ఘనంగా సాల్వాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పుప్పాల నర్సయ్య, హైకోర్టు న్యాయవాది రాపల్లి శివకుమార్ ,డబ్బా గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు బైండ్ల సంజీవ్, పుప్పాల గజేం దర్, కాంగ్రెస్ నాయకులు జాన శంకర్, బొజ్జ నరేందర్, నేమూరి శ్రీనివాస్, రాజారెడ్డి, గరిగే ప్రసాద్, బొజ్జ పెద్ద మల్లయ్య,బొజ్జ అశోక్,బొజ్జ మహేష్,సల్వాల ప్రవీణ్,నేమూరి సత్తన్న, తోకల దావీద్, బొజ్జ మహేష్ , ముదిరాజ్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

**మెట్‌పల్లి :** సామాజిక సంస్కరణల కోసం మహనీయుడు జ్యోతిరావు పూలే చేసిన సేవలు చిరస్మరణీయమని మెట్ పల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఏలేటి రామ్ రెడ్డి అన్నారు. శనివారం పూలే 199వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూలే తీసుకొచ్చిన సామాజిక సంస్కరణలు ఈనాటికీ ఆదర్శప్రా యంగా నిలిచాయని తెలిపారు. ప్రస్తుత యువతరం ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగా లని సూచించారు.ఈ కార్యక్రమంలో సెకండ్ క్లాస్ మెజి స్ట్రేట్ దయ్యా రాజారాం,ప్రధాన కార్యదర్శి నల్ల రాజేందర్, న్యాయవాదులు మగ్గిడి వెంకట నర్సయ్య, జిల్లా వెంకటే శ్వర్లు,ఎలముల రాంబాబు,ఒజ్జెల శ్రీనివాస్,బక్కూరి రమేష్, రాంపల్లి జగన్,కాజీపేట స్రవంతి,ఆకుల మానస,రాజశేఖర్,రమణ,అశోక్,రాజేందర్,తదితరులు పాల్గొన్నారు.

**మెట్‌పల్లి :** మెట్‌పల్లి పట్టణంలో మహనీయుడు శ్రీ జ్యోతి రావు పూలే 199 వ జయంతిని ముదిరాజ్ సంఘం ఆధ్వ ర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్ర మంలో ముదిరాజ్ గౌరవాధ్యక్షుడు డాక్టర్ ఆనంద్ బాబు. జిల్లా న్యాయ సలహాదారులు వెలుముల రాంబాబు అడ్వ కేట్. నియోజకవర్గ ఇన్చార్జి చొప్పరి అంజయ్య, జక్కం బాబు , భూమయ్య. సాగర్ ,తోకల సత్యనారాయణ, వివిధ రంగాల్లో ఉన్న ప్రముఖులు పాల్గొని జ్యోతిరావు పూలే విగ్ర హానికి ఘనంగా నివాళులర్పించినారు.

**మెట్‌పల్లి :** మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి సందర్భంగా మెట్‌పల్లిలో ఘనంగా వేడుకలు నిర్వహిం చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, వైస్ చైర్మన్ ఓంకారి నవీన్, కౌన్సిలర్లు మాసుల ప్రవీణ్, గుడికందుల అజయ్, బత్తుల నరేష్, కాజా అజీము ద్దీన్, పందిరి రమేష్, కాంగ్రెస్ నాయకులు నునుగొండ నరేష్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి మాట్లాడుతూ, పూలే ఆశయాలు సమాజానికి మార్గదర్శకమని, ఆయన చేసిన సేవలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సి పల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**మల్లాపూర్:**మండల కేంద్రంలోని ముదిరాజ్ సింహసేన ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుక లను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్త బస్టాండ్ ఆవరణలోని జ్యోతిరావు పూలే విగ్రహాల పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల విద్యాభివృద్ధి, సామాజిక అసమానలత పై అలుపెరుగని పోరాటం చేసి ఎంతో కృషి చేశారని వారు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ ముదిరాజ్ మహాసభ అధ్యక్షుడు మల్లేష్, మధు నాగరాజు, శ్రావణ్ రాజమౌళి నవీన్ ,రవి ,పోసన్న ,శ్రీనివాస్,శేఖర్,తదితరులున్నారు.

**పెగడపల్లి :** మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలి వద్ద మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలను జాతీయ బీసీ సంక్షేమ సంఘం మండల శాఖ ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. సంఘం అధ్యక్షులు నీరటి రాజ్‌కుమార్ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్ర మంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు పార్టీలకతీ తంగా పాల్గొని, పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ప్రజలకు పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయ కులు మాట్లాడుతూ సామాజిక విప్లవకారుడు జ్యోతిరావు పూలే ఆశయాలను కొనసాగించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ సహకారంతో, రాబోయే జయంతి వేడుకల నాటికి పెగడపల్లిలో పూలే నూతన విగ్రహాన్ని ప్రతిష్టిస్తామని ఈ సందర్భంగా వారు స్పష్టమైన హామీ ఇచ్చారు. రిజర్వేషన్లపై బీసీలకు చట్టసభల్లో 42 శాతం రిజర్వేషన్లు దక్కే వరకు అందరూ ఐక్యంగా ఉండి పోరాటాలు సాగించాలని నాయ కులు పిలుపునిచ్చారు. సామాజిక సమానత్వం కోసం పూలే చేసిన కృషిని కొనియాడారు.పాల్గొన్న ముఖ్యులు: ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు బండారి బీరయ్య, సలహాదారులు నెల్లి మల్లేశం, చిన్నం తిరుపతి, ముల్క రాజేశం, కోశాధికారి గంగుల కొమురెల్లి, ఏఎంసీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్, బీసీ నాయకులు ఉప్పు రవి, వివిధ గ్రామాల సర్పంచులు మోకినపల్లి గోపాల్, ఇస్లావత్ రమేష్ నాయక్, మాజీ సర్పంచ్ ఇస్లావత్ రవి నాయక్ పాల్గొన్నారు. అలాగే నాయకులు మ్యక సుధా కర్ రెడ్డి, కడారి తిరుపతి, చాట్ల విజయభాస్కర్, తోట మల్లేశం, పూసాల తిరుపతి, నీరటి రాజేందర్, పుల్కం జల పతి, చెట్ల కిషన్, లింగంపల్లి పెద్ద సత్యం, మహేష్, చిరం జీవి నాయక్, ఎల్లయ్య, కొత్తూరు బాబు, బొమ్మన పురు షోత్తం, మోదంపల్లి అంజి, బొమ్మన శంకర్ మరియు ఇతర బీసీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/ముత్తారం :** ముత్తారం మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో సామాజిక విప్లవకారుడు, సంఘ సంస్కర్త మహాత్మ జ్యోతిరావ్ పూలే 199వ జయంతి వేడు కలు శనివారం అత్యంత ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మహాత్మ జ్యోతిరావ్ పూలే చిత్రపటానికి అధి కారులు,ప్రజా ప్రతినిధులు,నాయకులు వివిధ సంఘాల నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పిం చారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం,ముఖ్యంగా విద్య మహిళా సాధి కారత కోసం పూలే చేసిన కృషిని కొనియాడారు.ఆయన చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని, కుల వివక్ష లేని సమాజాన్ని నిర్మించడమే ఆయనకు మనం ఇచ్చే నిజ మైన నివాళి అని పేర్కొన్నారు.











## పాత్రికేయుడి కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సాయం

### కూతురు పేరుపై ఫిక్స్ డిపాజిట్ బాండ్ అందజేత

**ప్రజాపక్షం/చొప్పదండి:**చొప్పదండి పట్టణా నికి చెందిన పాత్రికేయుడు సంభోజి శేఖర్ ఇటీ వల గుండెపోటుతో మరణించడంతో శని వారం ఆయన కుటుంబానికి గుమ్లాపూర్ మాజీ ఎంపిటిసి బత్తుల లక్ష్మి నారాయణ పరా మర్శించి తన కూతురు పేరుపై రూ.10 వేల ఫిక్స్ డిపాజిట్ చేసి వారికి అందజేశారు. శేఖర్ ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా తెలుగు బాషా పండిట్‌గా, ప్రైవేట్ స్కూల్ టీచర్‌గా సేవ లందించారన్నారు. జ్ఞాన సరస్వతి ఆలయ నిర్మాణంలో కీలక పాత్ర పోషించారని కొని యాడారు. కార్యక్రమంలో విలాసాగరం అంజయ్య, సునీల్, యమ రమేష్, కోట శ్రీని వాస్, బత్తుల నరేష్, కల్లెం నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ పేరుతో ఓట్లను తొలగిస్తే చూస్తు ఊరుకోం

### నియోజకవర్గ ఇన్‌చార్జి వొడితెల ప్రణవ్

**ప్రజాపక్షం / హుజురాబాద్ :**దేశంలో బిజెపి పార్టీ అవలంభిస్తున్న విధానాలను ఎండగ డుతూ ఎస్ఐఆర్ పేరుతో అక్రమ చొరబాటు దారుల పేరు చెప్పి పేద, మధ్య తరగతి ఓట ర్లను ఓటు హక్కుకు దూరం చేస్తున్నారని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితెల ప్రణవ్ ఆరోపించారు. శని వారం రోజున హుజురాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏఐసిసి పరిశీ లకులుగా రాష్ట్ర పిసిసి ప్రధాన కార్యదర్శు లుగా ఉన్న ఆడమ్ రాజ్ డెక్కపాటి, కాశపాక రాజేష్‌లతో మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశంలో ఎస్ఐఆర్ విధానం వల్ల పన్నెండు రాష్ట్రాల్లో ఓట్లను తొలగించడం జరిగిందని, ఇలాంటి తప్పులు తెలంగాణలో జరగకుండా ఉండడానికి నియోజకవర్గ పరిధిలో ప్రతి బూత్‌కు బూత్ లెవల్ కమిటి మెంబర్‌లను రాష్ట్ర పిసిసికి అందిస్తున్నామని, దీనిపై మొన్నటి ఎలక్షన్‌లో దొర్లిన తప్పులను ఇప్పుడు దొర్లకుండా ఈ కమిటీ చూసుకుం టుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హుజు రాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ సుహాసిని, కౌన్సి లర్లు, హుజురాబాద్ పట్టణ, మండల అధ్య క్షులు, మహిళా నాయకులు, సీనియర్ నాయ కులు తదితరులు ఉన్నారు.

# తిర్యాణి ఎస్ఐ వెంకటేశ్ సస్పెన్షన్

**ప్రజాపక్షం / తిర్యాని :** అక్రమార్కులకు అండగా నిలుస్తున్నారనే ఆరోపణలతో తిర్యాణి సబ్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్‌ను సస్పెండ్ చేస్తూ జిల్లా ఎస్‌పి పంత్ ఉత్తర్వులు జారీ చేశారు. మట్కా నిర్వాహకులతో సన్నిహిత సంబంధాలు కలిగి ఉండటం, పోలీసు దాడుల సమాచారాన్ని ముందుగానే లీక్ చేస్తున్నారనే ఫిర్యాదులపై విచారణ జరిపి ఈ నిర్ణయం తీసుకున్నారు. గత కొంతకాలంగా సదరు ఎస్ఐ తీరుపై శాఖాపరమైన నిఘా ఉంచిన ఉన్నతాధికారులు, అక్రమ లావాదేవీలు జరిగినట్లు ప్రాథమికంగా నిర్ధారించారు. తిర్యాణి మండలంలో పశువుల అక్రమ రవాణా, నకిలీ విత్తనాల వ్యాపారులతో సంబంధాలు కలిగి ఉన్నారనే ఆరోపణలు కూడా ఎస్ఐపై వెల్లువెత్తాయి. గతంలో కాగజ్‌నగర్, చింతలమానెపల్లి తదితర ప్రాంతాల్లోనూ పలువురు పోలీస్ అధికారులు లంచం తీసుకుంటూ ఏసిబికి చిక్కడం, అక్రమాలకు సహకరించి సస్పెండ్ కావడం జిల్లాలో చర్చనీయాంశంగా మారింది. ఫ్రెండ్లీ పోలీసింగ్ పేరిట ప్రజలకు చేరువ కావాల్సిన అధికారులే ఇలాంటి చర్యలకు పాల్పడటంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పాల్పడే వారు ఎంతటి వారైనా వదిలిపెట్టే ప్రసక్తి లేదని ఎస్‌పి స్పష్టం చేశారు.

# జన్నారం ఎస్ఐగా గుర్రం ఉదయ్ కిరణ్ బాధ్యతల స్వీకరణ

**ప్రజాపక్షం / జన్నారం :** జన్నారం పోలీస్ స్టేషన్ నూతన సబ్ ఇన్స్పెక్టర్ గా గుర్రం ఉదయ్ కిరణ్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో దండేపల్లి పోలీస్ స్టేషన్ లో అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహించిన ఆయన పదోన్నతిపై ఇక్కడకు బదిలీ అయ్యారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం పోలీస్ సిబ్బంది, స్థానికులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు మొదటి ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితుల సమస్యలను సత్వరమే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. నేరాల నియంత్రణ, ట్రాఫిక్ క్రమబద్ధీకరణతో పాటు యువతను చైతన్య పరిచేలా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ప్రజలు పోలీసులకు సహకరించి శాంతియుత వాతావరణానికి తోడ్పడాలని కోరారు. పోలీస్ సిబ్బంది, స్థానిక నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పంగిడ మాదరలో రేషన్ బియ్యం పంపిణీ

**ప్రజాపక్షం / తిర్యాని :** కొమరం భీమ్ జిల్లా తిర్యాని మండలంలోని పంగిడ మాదర గ్రామంలో ప్రభుత్వం ఆధ్వర్యంలో మూడు నెలల రేషన్ బియ్యాన్ని పంపిణీ చేశారు. మండల సర్పంచ్ సంఘం అధ్యక్షుడు తురం గోపాల్ ఆధ్వర్యంలో పంగిడ మాదర పరిధిలోని మరకగూడ, మంగగూడ, భీమ్జిగూడ గ్రామ పంచాయతీలకు చెందిన మొత్తం 723 రేషన్ కార్డుదారులకు బియ్యం అందజేశారు. లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా పంపిణీ చేపట్టినట్లు తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల్లో భాగంగా రేషన్ సరఫరా నిరంతరం కొనసాగుతుందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ లబ్ధి చేకూరుస్తామని పేర్కొన్నారు.

# బడుగుల అభ్యున్నతికి పూలే కృషి అనన్యసామాన్యం

**ప్రజాపక్షం / కాసిపేట :** మహాత్మ జ్యోతిరావు పూలే చేసిన పోరాటాల ఫలితంగానే బడుగు బలహీన వర్గాలకు విద్య అందుబాటులోకి వచ్చిందని దేవాపూర్ సర్పంచ్ రాందాస్ పేర్కొన్నారు. మంచిర్యాల జిల్లా కాసిపేట మండలం దేవాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని కమ్యూనిటీ హాల్లో శనివారం పూలే 199వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సామాజిక చైతన్య వేదిక ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా సామాజిక చైతన్య వేదిక ప్రధాన కార్యదర్శి కొమ్ముల బాపు మాట్లాడుతూ శూద్రులు, అతిశూద్రులకు విద్యనందించేందుకు పూలే పాఠశాలలు స్థాపించారని గుర్తుచేశారు. సతీసహగమనం, కన్యాశుల్కం వంటి దురాచారాల నిర్మూలనకు ఆయన చేసిన కృషిని స్ఫూర్తిగా తీసుకుని బహుజనులు చైతన్యంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు సంద్ర భీమయ్య, గుండా అరుణ్



కుమార్, మైనార్టీ సంఘం నాయకులు ఎస్.కె. షఫీ, భీమిని మహేందర్, ఆదాని సిమెంట్ కంపెనీ యూనియన్ ప్రధాన కార్యదర్శి మెరుగు శంకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆమనగంటి సత్యనారాయణ, మద్దివేని చిన్న భీమయ్య, సామాజిక చైతన్య వేదిక సలహాదారు సామరాజు రెడ్డి, సీనియర్ నాయకులు రాజుపాలెకార్, బుద్ధిష్ఠు, పంచాయతీ సిబ్బంది వెంకటేష్, అనిల్ పాల్గొన్నారు.

# హిందూ సమ్మేళనం మండల అధ్యక్షుడిగా గందె రాజన్న

**ప్రజాపక్షం / తిర్యాని :** హిందూ సంఘాన్ని బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ ఐక్యతతో కృషి చేయాలని ఆ సంఘం నూతన మండల అధ్యక్షుడు గందె రాజన్న పిలుపునిచ్చారు. కొమురం భీం జిల్లా తిర్యాని మండల కేంద్రంలోని కన్యక పరమేశ్వరి దేవాలయంలో ఆదివారం మండల స్థాయి హిందూ సమ్మేళన సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశంలో 29 గ్రామ పంచాయతీల ప్రతినిధుల సమక్షంలో మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రాజన్న మాట్లాడుతూ కుల మత భేదాలు, రాజకీయాలకు అతీతంగా హిందూ సంఘం బలోపేతానికి యువత చైతన్యవంతులు కావాలని సూచించారు. గ్రామ గ్రామానికి సంఘం కార్యకలాపాలను విస్తరిస్తామని తెలిపారు. ఈ నెల 26న కొమురం భీం చౌరస్తాలోని రామ్



మందిర్ స్థలంలో నిర్వహించనున్న హిందూ మహాసమ్మేళనాన్ని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో ఉపాధ్యక్షులు, కార్యదర్శి, ప్రచార కార్యదర్శితో పాటు మండల స్థాయి సభ్యులను నియమించారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని వివిధ గ్రామాల ప్రతినిధులు, సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మోహిందా కోలం గూడలో బోర్‌వెల్ ప్లాట్‌ఫామ్ ఏర్పాటు

**ప్రజాపక్షం / తిర్యాణి :** గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా కృషి చేస్తున్నామని గుడిపేట్ సర్పంచ్ మడావి తులసి వెంకట్రావు తెలిపారు. తిర్యాణి మండలంలోని గుడిపేట్ గ్రామపంచాయతీ పరిధిలో గల మోహిందా కోలం గూడలో ప్రజల త్రాగునీటి అవసరాల కోసం నూతనంగా బోర్‌వెల్ ప్లాట్‌ఫామ్‌ను ఏర్పాటు చేశారు. ఈ ప్లాట్‌ఫామ్ ద్వారా గ్రామ ప్రజలకు నీటి వినియోగం మరింత సౌకర్యవంతంగా మారనుంది.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామాల్లో త్రాగునీరు, పారిశుద్ధ్య పనులకు మొదటి ప్రాధాన్యత ఇస్తున్నట్లు పేర్కొన్నారు. ఇందులో భాగంగానే కోర్లొంకా గ్రామంలో పారిశుద్ధ్య కార్మికులతో సైడ్ డ్రైనేజీలు, మురికి కాలువలను శుభ్రం చేయించినట్లు వివరించారు. దీనివల్ల దోమల బెడద తగ్గి ప్రజలు ఆరో



గ్యంగా ఉంటారని తెలిపారు. ప్రజలు తమ సమస్యలను దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడిగా జగడం సత్యనారాయణ

**ప్రజాపక్షం / రెబ్బెన :** రెబ్బెన మండల మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడిగా జగడం సత్యనారాయణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల కేంద్రంలోని శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయ ఆవరణలో శనివారం నిర్వహించిన కులస్తుల సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా సంఘం బలోపేతం, భవిష్యత్ కార్యాచరణపై చర్చించి సభ్యుల సమక్షంలో కమిటీని ఎన్నుకున్నారు. మండల సంఘం ప్రధాన కార్యదర్శిగా మాదాసు రవీందర్, ఉపాధ్యక్షులుగా దేవరనేని రవీందర్, జంబుల సాయి కృష్ణ, ప్రచార కార్యదర్శిగా మిట్ట దేవేందర్, కార్యదర్శిగా కర్నాథం వెంకటేశం, ఇంగు మల్లేష్ ఎన్నికయ్యారు. అలాగే మండల యూత్ కమిటీ అధ్యక్షుడిగా ఇంగు సాయి, ప్రధాన కార్యదర్శిగా ఎరువోతుల నాగేశ్వర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన కులస్తులకు కృతజ్ఞతలు తెలిపారు. త్వరలోనే మండలంలోని అన్ని గ్రామాల్లో కమిటీలు వేసి సంఘాన్ని బలోపేతం చేస్తామని పేర్కొన్నారు. అనంతరం నూతన అధ్యక్షులను కుల పెద్దలు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కులపెద్దలు కర్నాథం సంజీవ్ కుమార్, చెన్న సోమశేఖర్, గజ్జెల సత్యనారాయణ, కొవ్వూరు శ్రీనివాస్, గోలెం తిరుపతి, కార్యవర్గ సభ్యులు ఉద్దాల దుర్గాప్రసాద్, దెబ్బటి సంజీవ్, పుప్పాల తిరుపతి, అగ్గు



ప్రసాద్, కుందేటి తిరుపతి, అల్లి గణేష్, మానేం కార్తీక్, హనుముల రాజేష్, ఒరగంటి మల్లేష్, పుదరి హరీష్, కుందారపు బాలకృష్ణ, ఇందూరి తిరుపతి, మిట్ట వెంకటేష్, పుదరి బీంరావు, ప్రెసింగుల సుబ్బారావు, ఏలుగల సాయి, పిరిసింగుల రాజన్న, నరేష్ పాల్గొన్నారు.

# జ్యోతిరావు పూలేకు నివాళి

**ప్రజాపక్షం/మావల:** జిల్లా కేంద్రంలోని దళిత అభివృద్ధి శాఖ కార్యాలయంలో మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతిని తెలంగాణ మాదిగ జేఏసీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జేఏసీ జిల్లా అధ్యక్షుడు మల్యాల మనోజ్ మాట్లాడుతూ, అంటరానితనాన్ని రూపుమాపి, అణగారిన వర్గాలకు, మహిళలకు విద్యను అందించేందుకు పూలే చేసిన కృషి సాటిలేనిదని కొనియాడారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నక్క రాందాస్, మోతె రాజన్న, సంపేర్ల అడెల్లు, ప్రసన్నకుమార్, కొడప సోనేరావు, గంగాధర్, మహేందర్, చందు తదితరులు పాల్గొన్నారు.

# శనగల కొనుగోలు కేంద్రం ప్రారంభం

**ప్రజాపక్షం/నేరడిగొండ:** మండల కేంద్రంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో నాఫెడ్, మార్క్‌ఫెడ్, కుమారి ప్రజామిత్ర సౌజన్యంతో ఏర్పాటు చేసిన శనగల కొనుగోలు కేంద్రాన్ని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రైతులు దళారులను నమ్మి తక్కువ ధరలకు పంటను అమ్మి మోసపోవద్దని సూచించారు. రైతులకు ఏవైనా సమస్యలు ఉంటే అధికారులు వెంటనే స్పందించి అవగాహన కల్పించాలని ఆదేశించారు. కష్టపడి పండించిన పంటకు సరైన ధర పొందినప్పుడే రైతులకు మేలు జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఓ కృష్ణవేణి, సీఈఓ స్వామి, అధికారులు, మండల నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

**ప్రమాదవశాత్తు..**

# బిల్డింగ్‌పై నుంచి పడి ఒకరి మృతి

**ప్రజాపక్షం/నిజాంసాగర్:** మహ్మద్‌నగర్ మండలకేంద్రంలో నిర్మాణంలో ఉన్న ఓ భవనం పై నుండి కిందపడి ఓ వ్యక్తి మరణించినట్లు నిజాంసాగర్ ఎస్సై శివకుమార్ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం మహ్మద్‌నగర్‌లో నూతన ఇంటి నిర్మాణానికి కాంట్రాక్టర్ కృష్ణ ద్వారా కూలి పనికి వచ్చిన మహదేవ్ అనే వ్యక్తి శనివారం మధ్యాహ్నం భవనం 2వ ఫ్లోర్ నుండి కిందకు దూకగా అతని తలకు, కాళ్ళకు తీవ్రమైన గాయాలయ్యాయి. వెంటనే అతన్ని బాన్సువాడ ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించగా పరిశీలించిన వైద్యులు అప్పటికే మహదేవ్ చనిపోయినట్లు గుర్తించారు. ఇంటి యజమాని వాజిద్‌అలీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఘటనలో మృతుని వివరాలు తెలియాల్సి ఉంది.

# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

**ప్రజాపక్షం/నిజాంసాగర్:** నిజాంసాగర్ మండలంలోని నర్సింగ్‌రావుపల్లి గ్రామానికి చెందిన మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్, అచ్చంపేట్ సొసైటీ చైర్మెన్ మోహన్‌రెడ్డి సోదరుడు సుదర్శన్‌రెడ్డి ఈ మధ్యకాలంలో మరణించారు. శనివారం ఆయన దినకర్మ నిర్వహించగా నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి వారి కుటుంబ సభ్యులు మోహన్‌రెడ్డితో ఉన్న సన్నిహిత సంబంధం మేరకు నిజాంసాగర్‌లోని నర్సింగ్‌రావుపల్లి వారి నివాసానికి వెళ్ళి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన సుదర్శన్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నిజాంసాగర్ మండల నాయకులు ప్రజాపండరి, స్థానిక సర్పంచు, ఉపసర్పంచు, నిజాంసాగర్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రాములురాథోడ్ తదితరులు పాల్గొని సానుభూతి తెలిపారు.

# మహాత్మ జ్యోతిరావు పూలే సేవలు చిరస్మరణీయం

చిప్పకుర్తి శ్రీనివాస్

**ప్రజాపక్షం / మంచిర్యాల :** మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని విద్యార్థి సంఘాల నాయకుడు చిప్పకుర్తి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని రెడ్ క్రాస్ సొసైటీ వృద్ధాశ్రమంలో ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ సమాజంలోని అసమానతలు, కుల వివక్ష, మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా పూలే చేసిన పోరాటాలు మరువలేనివన్నారు. అట్టడుగు వర్గాల జీవితాల్లో వెలుగులు నిండాలంటే అది చదువుతోనే సాధ్యమని నమ్మిన మహనీయుడని కొనియాడారు. స్త్రీ విద్య కోసం మహారాష్ట్ర వ్యాప్తంగా అనేక పాఠశాలలను నెలకొల్పారని గుర్తు చేశారు. సత్య శోధక్ సమాజ్ స్థాపించి కుల వివక్ష రూపుమాపడానికి కృషి చేశారన్నారు.

## పిఎం విశ్వకర్మ లబ్ధిదారులకు కుట్టు మిషన్ల పంపిణీ

**ప్రజాపక్షం/దిలావర్‌పూర్ :** మండలంలోని కాల్వ గ్రామంలో విశ్వకర్మ లబ్ధిదారులు శ్రీమతి కొండపురం వనిత నర్సయ్య,జంబుగ నవనీత నరేష్,తులసి భార్గవి లక్ష్మణ్లకు కుట్టు మిషన్లను పంపిణీ చేసిన సామ రాజేశ్వర్ రెడ్డి పియం విశ్వకర్మ యోజన నిర్మల్ జిల్లా ఇంప్లి మెంటేషన్ కమిటీ మెంబర్ మాట్లాడుతూ ఈ యొక్క పథకంలో జిల్లాలో దాదాపు 3500 కుటుంబాలకు ప్రయోజనం చేకూరిందని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అంతరించి పోతున్న చేతి వృత్తులను తిరిగి లాబదాయ కంగా మార్చాలనే తలంపుతో దాదాపు 16 రకాల చేతి వృత్తులవారికి అతి తక్కువ వడ్డీతో లక్ష నుండి మూడు లక్షల వరకు రుణాల అందించడం జరిగిందని,పదిహేను వేల రూపాయల చేతి పనిముట్ల కిట్టును ఉచితంగా ఇవ్వడం జరిగిందని వారు వారి కుల వృత్తు లను తిరిగి ప్రారంభించి సమాజంలో ఆర్థి కంగా ఎదగాలని ఈ పథకం యొక్క ఉద్దేశం అని తెలపడం జరిగింది.కాల్వ గ్రామ లబ్ధిదా రులు మా కోసం ఇంతమంచి పథకాన్ని ఇచ్చిన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో అయిండ్ల నర్సారెడ్డి బీజేపీ మండల అధ్యక్షుడు,మండల నాయకులు నరే ష్‌రెడ్డి,శ్రీకాంత్ లు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిబాపూలే

### బిసి సంక్షేమ సంఘం జిల్లా గౌరవాధ్యక్షుడు ఉప్పు కృష్ణంరాజు

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** భారతదేశ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిబాపూలే అని నిర్మల్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు డాక్టర్ ఉప్పు కృష్ణంరాజు అన్నారు.శనివారం పూలే 199వ జయంతి వేడుకలను నిర్మల్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వ హించారు.ఈ సందర్భంగా పూలే చిత్రపటా నికి సంఘం సభ్యులు పూలమాలలు వేసి నివా ళులర్పించారు.ఈ సందర్భంగా డా.ఉప్పు కృష్ణం రాజు మాట్లాడుతూ బడుగు బలి బల హీన వర్గాల అభ్యున్నతి కోసం పూలే ఎంతో పోరాట చేశారని దీనికి నిదర్శనం బ్రిటిష్ వారే మహాత్మా అనే బిరుదును పూలేకు ఇవ్వడం జరిగిందని ఎలుగెత్తి చెప్పిన గొప్ప వ్యక్తి పూలే అని ఆయన అన్నారు.పూలే రచించిన గులాం గిరి పుస్తకం ఎంతో ప్రాచుర్యం చెందిందని ఆయన అన్నారు.వచ్చే సంవత్సరం పూలే జయంతి వేడుకలను పూలే దంపతుల విగ్ర హాల వద్ద జరుగుతామని అయన అన్నారు.ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం కార్యనిర్వాహక అధ్యక్షుడు మరకంటి జీవన్,అసోసియేట్ అధ్యక్షుడు కొత్తపల్లి గంగా ధర్,కో.కన్వీనర్లు కత్రోజు,అశోక్ చారి,సిరి కొండ రమేష్,చందుల ఊషన్న,పందరీ నాథ్,సంపంగి ప్రభాకర్,శివకుమార్ వర్మ, అధ్యక్షుడు ఏంబడి.చంద్రశేఖర్,బీసీ సంక్షేమ సంఘం నాయకులు స్వదేశ పరికిపండ్ల,రామ కృష్ణ రమేష్ శ్రీను పాల్గొన్నారు.



# సమానత్వం కోసం పోరాడిన జ్యోతిబా పూలే



**ప్రజాపక్షం / వాంకిడి :** నిచ్చెన మెట్ల సమాజంలో కుల వివక్షను ఎదిరించి సమానత్వం కోసం పోరాడిన గొప్ప సామాజిక సంస్కర్త మహాత్మ జ్యోతిబా పూలే అని భార తీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహల్కర్ పేర్కొన్నారు. వాంకిడి మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్‌లో శనివారం భారతీయ బౌద్ధ మహాసభ, సమతా సైనిక దళ్, అంబేద్కర్ సంఘాల ఆధ్వర్యంలో పూలే 199వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం బుద్ధ పూజ నిర్వహించి పంచశీల్, త్రిశరణలను ఆలపించి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అశోక్ మహల్కర్ మాట్లాడుతూ సమాజ అభివృద్ధి కోసం పూలే వంటి మహానుభావులను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని పిలుపుని చ్చారు. అణగారిన వర్గాల చైతన్యం కోసం ఆయన చేసిన కృషి అనన్యసామాన్యమని కొనియాడారు. కార్యక్రమంలో సమతా సైనిక దళ్ జిల్లా అధ్యక్షులు దుర్గం సందీప్, బిఎ స్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వినేశ్ ఉప్రే, బౌద్ధ ఉపాసక్ పాండు జాడే ప్రసంగించారు. అంబేద్కర్ సంఘం అధ్య క్షులు దుర్గం, గౌరవ అధ్యక్షులు జైరాం, ప్రధాన కార్యదర్శి విజయ్ ఉప్రే, శ్యామ్ రావు, రోషన్, ప్రతాప్, రాజేశ్వర్, అరుణ్, చింటు, ఇంద్రజిత్ పాల్గొన్నారు.

**మందమర్రి :** సమాజంలోని అసమానతల తొలగింపునకు సామాజిక సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే చేసిన కృషి మరువలేనిదని నాయకులు పేర్కొన్నారు. మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలోని మార్కెట్ కూడలిలో పూలే 199వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సి, ఎస్టి, బిసి, మైనారిటీ సంఘాల నాయ కులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివా ళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లా డుతూ కుల వివక్ష, అంధ విశ్వాసాలకు వ్యతిరేకంగా పూలే తన జీవితాంతం పోరాడారని కొనియాడారు. విద్య ద్వారానే సామాజిక మార్పు సాధ్యమని నమ్మి, తన భార్య సావిత్రిబాయి పూలే సహకారంతో బాలికల కోసం పాఠశా లలు స్థాపించిన గొప్ప సంస్కర్త అని గుర్తుచేశారు. సత్యశో ధక్ సమాజ్ ద్వారా అణగారిన వర్గాల్లో స్వాభిమానాన్ని నింపారని తెలిపారు. పూలే ఆశయాలను కొనసాగిస్తూ సమాజంలో సామాజిక న్యాయం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుదర్శన్, మోయ రాంబాబు, మేడిపల్లి సంపత్, మిట్ట లక్ష్మ ణ్, రాయబారపు కిరణ్, ఎండి పాషా, పైడిమల్ల నర్సింగ్, గజ్జల చందర్, దుర్గం ప్రభాకర్, వివిధ కుల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



# నిరుపేదలకు ఆపన్న హస్తం సిఎం సహాయనిధి..

### బిజెపి మండల నాయకులు రామేష్



**ప్రజాపక్షం/ముధోల్ :** నిరుపేదలకు సీఎం సహాయనిధి ఆపన్న హస్తంలా ఆదుకుంటుందని ముధోల్ మండల బీజేపీ నాయకులు అన్నారు.మండల కేంద్రంతో పాటు మండలంలోని పలువురు లబ్ధిదారులకు మొత్తంగా 545250 చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో కాకుండా ఇప్పుడున్న ప్రభుత్వం వెంటనే స్పందించి నిరుపేదలను ఆదుకుంటోందని తెలి పారు.సీఎం సహాయ నిధి చెక్కులను మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,సంబంధిత శాఖ మంత్రి కి స్థానిక ఎమ్మెల్యే రామారావు పటేల్ కి ప్రత్యేక ధన్యవా దాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో విట్లోలి గ్రామ సర్పంచ్ సుచరిత దిగంబర్,లబ్ధిదారులైన పీరాజీ,ఇర్ఫాన్,ప్రతిభ రుక్మాబాయ్,సంజయ్,ఖలీద్ అహ్మద్ మండల నాయ కులు మోహన్ యాదవ్,ఆర్.ఎంపి వైద్యుల మండల అధ్య క్షుడు డాక్టర్ నర్సయ్య,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లతో నిరుపేదలకు గూడు..

### కాంగ్రెస్ పార్టీ మండల ఇంచార్ గంగారెడ్డి

**ప్రజాపక్షం/ముధోల్ :** ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలతో కొన్ని దశాబ్దాలు నిశ్చింతగా ఉండేలా కాంగ్రెస్ ప్రభు త్వంతో గూడులేని నిరుపేదలకు గూడు లభించిందని మండల కాంగ్రెస్ ఇంచార్జ్ రావుల గంగారెడ్డి స్పష్టం చేశారు.దీంతో వారికి ఆనందోత్సాహం కలుగుతోంద న్నారు.శనివారం మండలంలోని ఎడ్ బిడ్ గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశా నికి హాజరై లబ్ధిదారులను సన్మానించారు.పేదల కలలు సాకారం కావాలంటే కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమని అది ప్రజలు గుర్తించాలని పేర్కొన్నారు.ఎలాంటి ఆలస్యం కాకుండా బిల్లులు త్వరితగతిన లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేసి ఇచ్చిన హామీ ప్రకారం గూడులేని నిరుపేదలకు కొన్ని దశాబ్దాలు నిశ్చింతగా ఉండేలా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణా లను మంజూరు చేయించారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మానా లతో ప్రతి పేదవాని కల నెరవేరేట్లు ప్రభుత్వం దిశా నిర్దే శంతో ముందుకెళ్తోందని తెలిపారు.ప్రజల ఆకాంక్ష మేర కు రాష్ట్రలో పాలన సాగుతోందని గుర్తుచేశారు.ప్రజలకి చ్చిన ప్రతి హామీని ప్రభుత్వం నెరవేర్చడానికి మార్గనిర్దేశ ఎజెండాతో ముందుకెళ్తోందన్నారు.నియోజకవర్గ అభివృ ద్ధికి కృషి చేస్తున్న నారాయణ రావు పటేల్ కి మండల ఇం చార్జి రావుల గంగారెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మ జ్యోతిబా పూలే జయంతి

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** శనివారం కలెక్టరేట్ సమా వేశ మందిరంలో సామాజిక విప్లవకారుడు మహాత్మ జ్యోతిబాపూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిం చారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో రత్న కళ్యాణి,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.కార్యక్రమం ప్రారం భంలో మహాత్మ జ్యోతిబా పూలే చిత్రపటానికి పూలమా లలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆర్డీవో రత్న కళ్యాణీ మాట్లాడుతూ,అణగారిన వర్గాల అభ్యున్న తికి జీవితాంతం కృషి చేసిన మహనీయుడు మహాత్మ జ్యోతిబా పూలే అని కొనియాడారు.అయన చూపిన మార్గాన్ని అందరూ ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృ ద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి శ్రీనివాస్,డీఈవో భోజన్న,అసిస్టెంట్ బీసీ సంక్షేమ అధికారి సత్యనారా యణ,సంఘాల నాయకులు,అధికారులు,సిబ్బంది తదిత రులు పాల్గొన్నారు.

## ఆదర్శప్రాయుడు జ్యోతిరావు పూలే



**ప్రజాపక్షం / జన్నారం :** సామాజిక సమానత్వం కోసం మహాత్మ జ్యోతిరావు పూలే చేసిన కృషి దేశానికే ఆదర్శమని అఖిల విశ్వకర్మ సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీరాముల గంగాధర్ పేర్కొన్నారు. మంచి ర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రంలో పూలే 199వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే విగ్రహా నికి నాయకులు, సంఘ సభ్యులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గంగాధర్ మాట్లాడుతూ బలహీన వర్గాల అభివృద్ధి, విద్యా విస్తరణ కోసం పూలే చేసిన సేవలను స్మరిం చుకున్నారు. ఆయన చూపిన మార్గంలో నడుస్తూ వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా మహిళా విద్య, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన పోరాటాలు చిరస్మరణీయమని కొనియాడారు. సంఘ గౌరవ అధ్య క్షులు యశోద గురువయ్య, ఉపాధ్యక్షులు శ్రీరాముల వెంకటేష్, రాగుల రామచంద్రం, కట్ట వెంకటేష్, బిసి నాయకుడు కోడూరి చంద్రయ్య, సంఘ నాయకులు రమేష్, అంజి, విజయ్, హరీష్, శ్రీను, కిరణ్, సాయి, సతీష్, ఎం. రవి, రాగుల చారి పాల్గొన్నారు.

## పూలే ఆశయాలను కొనసాగించాలి



**ప్రజాపక్షం / కౌటాల :** సమాజంలోని అన్యాయాలను ఎదిరించి సమానత్వం కోసం పోరాడిన మహాత్మా జ్యోతిబా పూలే ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలని మాలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్య దర్శి వసంత్ రావు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో పూలే 200వ జయంతి వేడుకలను మాలీ కులస్థులు శనివారం ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా పూలే విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వసంత్ రావు సంఘం జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. మాలీ కులస్థులను ఎస్టీ జాబి తాలో చేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ విషయంలో మాలీలకు జరుగుతున్న అన్యాయాన్ని వివరించారు. పూలే చూపిన బాటలో నడుస్తూ హక్కుల సాధన కోసం ఐక్యంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాలీ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఆదే శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి నీకోడే గంగారం, మండల అధ్య క్షులు సెండే నాందేవ్, మండల కార్యదర్శి మోర్లే రాము, అదే చందు, మోర్లే పాండురంగ్, లెండుగూరె శంకర్, అదే నారాయణ, నీకురే గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## పూలే ఆశయాలు అందరికీ ఆదర్శం

**ప్రజాపక్షం / వాంకిడి :** సామాజిక న్యాయం, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం మహాత్మా జ్యోతిరావు పూలే చేసిన కృషి చిరస్మరణీ యమని మాలి సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు వాడై బాపూ రావు పేర్కొన్నారు. వాంకిడిలో మాలి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పూలే 200వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా బాపూరావు మాట్లాడుతూ.. మహిళా విద్య, పేదల అభ్యున్నతికి పూలే అపారంగా కృషి చేశారన్నారు. ఆయన చూపిన మార్గంలో నడుస్తూ సమాజంలో సమానత్వం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని పిలుపునిచ్చారు. యువత విద్యను ఆయుధంగా మలచుకొని సామాజిక మార్పునకు తోడ్పడాలని సూచించారు. సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గుర్నులె నారాయణ, మండల ఉపాధ్యక్షులు బాబూరావు, మొహర్లె శ్రీకాంత్, సర్పంచ్ సతీష్, కృష్ణాజీ, పెంటూ, గౌరయ్య, దివాకర్, శంకర్, అర్జున్, జయరాం, అశోక్, విలాస్, వినేష్, ప్రశాంత్, మారుతి పాల్గొన్నారు.



# పోటు రంగారావుపై ఎన్ఐఎ అక్రమ నోటీసులను ఉపసంహరించుకోవాలి

## సిపిఐ (ఎంఎల్)మాస్ లైన్ డిమాండ్

**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :** ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతున్న సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ పోటు రంగారావుకు జాతీయ దర్యాప్తు సంస్థ(ఎన్.ఐ.ఏ) జారీ చేసిన అక్రమ నోటీసులను తక్షణమే వెనక్కి తీసుకోవాలని ఆ పార్టీ నిర్మల్ జిల్లా కార్యదర్శి కట్ట రాజన్న డిమాండ్ చేశారు.ఈ మేరకు శనివారం నిర్మల్ జిల్లా కేంద్రం లోని ధర్నా చౌక్ వద్ద పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నల్ల జెండాలతో భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు.ఈ సందర్భంగా కట్ట రాజన్న మాట్లాడుతూ,ప్రజా ఉద్యమాల్లో క్రియాశీలకంగా ఉంటూ,పీడీఎస్యూ విద్యార్థి ఉద్యమం నుండి తెలంగాణ రాష్ట్ర సాధన,పోడు భూముల పోరాటాల వరకు ప్రజల పక్షాన నిలబడిన నాయకుడిని వేధించడం దుర్మార్గమన్నారు.ప్రజా సమస్యలను పరిష్కరించాల్సిన కేంద్ర ప్రభుత్వం ప్రశ్నించే ప్రజా గొంతులను అణచివేయడమే లక్ష్యంగా దర్యాప్తు సంస్థలను ప్రయోగిస్తోందని మండిపడ్డారు.దేశంలో రైతులు,మేధావులు,విద్యార్థి నాయకులు,ప్రజా నాయకులపై అక్రమ కేసులు బనాయిస్తూ ఉద్యమాలను నీరుగార్చాలని చూడటం కేంద్ర ప్రభుత్వవైఖరిని తెలియజేస్తోందని ధ్వజమెత్తారు.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తన చేతిలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను వాడుకొని ప్రజాస్వామ్యబద్ధంగా సాగే పోరాటాలను అణచివేయాలని చూస్తే,భవిష్యతులో ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ప్రజా నిరసన సెగలు మరింత తీవ్రమవుతాయని హెచ్చరించారు.పోటు రంగారావుకు ఇచ్చిన నోటీసులను వెంటనే ఉపసంహరించుకోవాలని,లేని పక్షంలో ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదని స్పష్టం చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్)




మాస్ లైన్ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.బక్కన్న,ఆర్,రామ లక్ష్మ ణ్,ఎస్.గంగన్న,వి.మహేందర్,పీఓడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి కట్ట లక్ష్మి ,సహాయ కార్యదర్శి ఎస్.లక్ష్మి ,టీయూసీఐ జిల్లా నాయకులు వి.గోదావరి,గంగామణి,కమల,విజయ,లత,చిట్టి,కవిత,రుక్మ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వారసత్వ సంబురాలు

## ముఖ్య అతిథిగా రిటైర్డ్ ఐఎఎస్ పార్థసారథి హాజరు



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** నిర్మల్ పట్టణంలోని సిటీ కన్వెన్షన్ ఫంక్షన్ హాల్‌లో శనివారం 'వారసత్వ సంబురాలు' కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి రిటైర్డ్ ఐఎఎస్ అధికారి,మాజీ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ పార్థసారథి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా చరిత్ర,వైద్య వృత్తి,సంస్కృతి,సాంప్రదాయాలపై జిల్లా రచయితలు రచించిన పలు పుస్తకాలను ఈ సందర్భంగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా పార్థసారథి మాట్లాడుతూ,ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాతో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.జిల్లాలో రచయితలు విశేషంగా సాహిత్య సృష్టి చేస్తున్నారని,ముఖ్యంగా మహిళా రచయితలు ముందుకు రావడం గర్వకారణమని పేర్కొన్నారు.అనంతరం వైద్యులను శాలువాలతో సన్మానించి,జ్ఞాపికలు అందజేశారు.ఆర్డీవో రత్నకళ్యాణి,జిల్లా వైద్యులు,కార్యక్రమ నిర్వాహకులు,పాల్గొన్నారు.

# జ్యోతిరావు పూలే ఆశయం కోసం కృషి చేద్దాం

**ప్రజాపక్షం/నిజామాబాద్ :** మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయ సాధన కోసం కృషి చేద్దామని సీపీఐ జిల్లా కార్యదర్శి సుధాకర్, నగర కార్యదర్శి ఓమయ్యలు అన్నారు. శనివారం సీపీఐ ఆధ్వర్యంలో సుభాష్‌నగర్‌లోని మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘననివాళులర్పించామన్నారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లాకార్యదర్శి సుధాకర్, నగర కార్యదర్శి ఓమయ్యలు మాట్లాడుతూ సామాజిక విప్లవకారుడు, అణగారిన వర్గాల ఆశాజ్యోతి, స్త్రీ విద్యకై అహర్నిశలు కృషి చేసిన మహానీయుడు మహాత్మా జ్యోతిబా పూలే అన్నారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు రంజిత్, రఘురాం, ఫిరోజ్అలీ, హన్మాండ్లు, లింగం, ప్రసాద్, గంగాధర్ పాల్గొన్నారు.

**ముప్కాల్ :** మండలంలోని నల్లూర్ గ్రామంలో సర్పంచ్ బర్కం గంగాధర్ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిబా పూలే జయంతిని ఘనంగా నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ దాసరి మూర్తి పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో మండల వైస్‌ప్రెసిడెంట్ బొంబాయి రాజు, సిరిగి శ్రీనివాస్, పెండం వేణు, పి.గంగారాం పాల్గొన్నారు.



# కొనుగోలు కేంద్రం ప్రారంభం

**ప్రజాపక్షం/బాల్కొండ :** మండలంలోని కిసాన్‌నగర్ గ్రామంలో సహకార సంఘం ఆధ్వర్యలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని శనివారం వేల్పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తింటి ముత్యంరెడ్డి ప్రారంభించి మాట్లాడారు. రైతులకు న్యాయమైన ధరలు అందేలా కొనుగోలు కేంద్రం ఉపయోగపడుతుందని, రైతుల అభివృద్ధి కోసం ఇటువంటి కార్యక్రమాలు ఎంతో అవసరమన్నారు. రైతులు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతమైందన్నారు. కార్యక్రమంలో నర్సారెడ్డి, రైతులు పాల్గొన్నారు.



# ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



**ప్రజాపక్షం/బోథ్ :** బోథ్ మండలంలోని కౌట(బి) గ్రామపంచాయతీ లో మహాత్మా జ్యోతి రావుపూలే 119వ జయంతిని శనివారం ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సర్పంచ్ ఓరగంటి స్వామి మాట్లాడుతూ గొప్ప సంఘ సంస్కార్త,విద్యావేత్త,మహిళాల విద్యకోసం,కుల సమానత్వం కోసం అయన ఎనలేని కృషిచేశారు అని తెలిపారు.ఉప సర్పంచ్ ఇట్టేడి రమణారెడ్డి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల కోసం అనేక కృషి చేశారని తెలిపారు.సత్యశోదక్ సమాజ్ ను స్థాపించాలి అని అయన కృష్ని స్మరిస్తూ ఆయన సేవలను గుర్తు చేశారు.అదేవిధంగా పుచ్చర గ్రామంలోని జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఓరగంట స్వామి,ఉపసర్పంచ్ ఇట్టేడి రమాణారెడ్డి,పంచాయతీ సెక్రెట ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సమానత్వానికి మార్గదర్శి మహాత్మా జ్యోతిబాపూలే..

## మున్సిపల్ చైర్మెన్ గజవాడ లావణ్య

**ప్రజాపక్షం/రామాయంపేట:** రతదేశంలో సామాజిక న్యాయం, సమానత్వం కోసం అహర్నిశలు పోరాడిన మహనీయుడు మహాత్మా జ్యోతిబాపూలే అని మున్సిపల్ చైర్ పర్సన్ గజవాడ లావణ్య అన్నారు. శనివారం జ్యోతిబా పూలే జయంతి సందర్బంగా పట్టణంలోని పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్బంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ సాదారణ కుటుంబలో జన్మించిన పూలే ఎన్నో అవమానాలను భరించి కుల వివక్ష, అన్యాయాలను నిర్మూలించాలనే సంకల్పంతో సామాజిక విప్లవానికి శ్రీకారం చుట్టి అనగారిన వర్గాలను చదువుతో పాటు గౌరవ ప్రదమైన స్థానం కల్పించడం కోసం పోరాడిన నాయకుడని కొనియాడారు. నేటి తరానికి ఆయన జీవితం ఒక మార్గదర్శకంగా మారిందన్నారు. ఈకార్యక్రమంలో వైస్ చైర్మెన్ పోచమ్మల నవనీత గణేష్, కౌన్సిలర్లు గుగ్లోతు రవినాయక్, బైరం స్వప్న, పుట్టి సందీప్, గజవాడ నాగరాజు, దేవుని రంజిత్, డాకి శ్యామల, నాయకులు సరాపు యాదగిరి, దేమె యాదగిరి, డాకి స్వామి, చింతల శేఖర్, మెట్టు గంగారాం, పోచమ్మల అశ్విని శ్రీనివాస్, చింతల స్వామి, పిట్ల ప్రకాష్, ఎనిశెట్టి అశోక్‌గుప్తా, అబ్రమైన గంగారాం, పచ్చంటి రాము, దుబాషి సంజీవ్, పాతూరి రాజు, మల్యాల కిషన్, చిలుక విరాట్, చింతల శేఖర్, యాదగిరి, పాత నరేష్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు. అనంతరం బిఆర్ఎస్ నాయకులు పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.



# మహాత్మా జ్యోతి బా పూలే గురుకులలను కాపాడుకుందాం

**ప్రజాపక్షం/బైంసా :** బైంసా పట్టణంలోని బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం దగ్గర ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలు నిర్వహించాడం జరిగింది.మహాత్మా జ్యోతి బా పూలే జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రతి జయంతి కి ఆయన పేరిట పున్న గురుకులాల ను అభివృద్ధి చేసే దిశగా ప్రణాళిక రూపొందించాలి నేటి బాలలే రేపటి పౌరులు అన్నారు. విద్యార్థుల కు తీరని అన్యాయం జరుగుతుంది ఆకలితో అటమటిస్తూ విష జ్వరాలతో ప్రాణాలు పోతున్న పట్టించుకోక పోవడం చాలా దారుణం కాబట్టి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కనీసం ఆయన జయంతి సందర్భంగా ప్రత్యేక నిధులు కేటాయించి బావి తరాలకు బాసటగా నిలిచి మహనీయుడి ఆశయ సాధనకు అందరు కృషి చేయాలని కొనియాడారు.అంబేద్కర్ సంఘం నాయకులు యశ్వంత్ బాన్సోడే,మొచి సంఘం నాయకులు సాయినాథ్,సోషల్ వర్కర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.



# ఆర్టిజన్ కార్మికులకు రెగ్యులర్ సర్వీస్ రూల్స్ అమలు చేయాలి

## సిఐటియు జిల్లా కార్యదర్శి బొమ్మెన సురేష్ డిమాండ్ ..

**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :** తెలంగాణ రాష్ట్రంలోని విద్యుత్ సంస్థలో రాత్రింబవళ్లు శ్రమిస్తున్న ఆర్టిజన్ కార్మికులకు,వివిధ హోదాల్లో కొనసాగుతున్న కార్మికులందరికీ తక్షణమే రెగ్యులర్ సర్వీస్ నిబంధనలు అమలు చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మెన సురేష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.విద్యుత్ ఆర్టిజన్ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన నిరవధిక సమ్మెలో భాగంగా,శనివారం నిర్మల్ జిల్లా కేంద్రంలోని విద్యుత్ కార్యాలయం వద్ద జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమ్మె నాలుగో రోజుకు చేరుకుంది.ఈ సందర్భంగా సమ్మె శిబిరాన్ని సందర్శించిన సురేష్,కార్మికుల పోరాటానికి సీఐటీయూ తరుపున సంపూర్ణ మద్దతు ప్రకటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గత ప్రభుత్వం సబ్‌స్టేషన్ ఆపరేటర్లుగా ఉన్న వారిని ఆర్టిజన్ వర్కర్లుగా పేరు మార్చి గ్రేడ్1 నుండి గ్రేడ్4 వరకు విభజించిందని,అయితే వారి మధ్య వేతనాల్లో తీవ్రమైన వ్యత్యాసాలు చూపుతూ ప్రభుత్వం వెట్టిచాకిరీ చేయించుకుంటోందని ధ్వజమెత్తారు.ఒకే రకమైన పనిని రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా ఆర్టిజన్ కార్మికులు చేస్తున్నప్పటికీ,వేతనాలు,ఇతర సౌకర్యాల విషయంలో ప్రభుత్వం తీవ్ర వివక్ష చూపుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.క్షేత్రస్థాయిలో ప్రాణాలకు తెగించి పనిచేస్తున్న వీరికి రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా ఆర్టిజన్ కార్మికులు చేస్తున్నప్పటికీ,వేతనాలు,ఇతర సౌకర్యాల విషయంలో ప్రభుత్వం తీవ్ర వివక్ష చూపుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.క్షేత్రస్థాయిలో ప్రాణాలకు తెగించి పనిచేస్తున్న వీరికి రెగ్యులర్ సర్వీస్ రూల్స్ వర్తింపజేయడమే అసలైన న్యాయమని పేర్కొన్నారు.తమ న్యాయమైన డిమాండ్ల కోసం విద్యుత్ కార్మిక సంఘాలన్నీ జాయింట్ యాక్షన్ కమిటీ(జేఏసీ)గా ఏర్పడిఅనేక పర్యాయాలు ఉన్నతాధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లినప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమన్నారు.అందుకే గత్యంతరం లేక ఈ నెల 8 నుండి



కార్మికులు నిరవధిక సమ్మెకు దిగారని సురేష్ వివరించారు.ప్రభుత్వం ఇప్పటికైనా మొండివైఖరి వీడి సమస్య జటిలం కాకముందే జేఏసీ నాయకత్వంతో చర్చలు జరపాలని డిమాండ్ చేశారు.సమస్యను పరిష్కరించడంలో జాప్యం చేస్తే జరిగే పరిణామాలకు,కార్మికులు చేసే ఉధృత పోరాటాలకు ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు.ఈ నిరసన కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు జి.కిషన్,ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ దిగంబర్,తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయిస్ జేఏసీ నాయకులు నిరంజన్,శ్రీనివాస్,ధైదురాజు,శ్రీకాంత్,యుగేంర్ పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

# ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి



ప్రజాపక్షం/కమ్మర్‌పల్లి : మండలంలోని అన్ని గ్రామాల్లో గ్రామపంచాయతీ కార్యాలయంలో మహాత్మా జ్యోతిబా పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్‌లు, నాయకులు జ్యోతిబా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సమాజంలో కుల, లింగ వివక్షతకు తావు లేకుండా అన్ని వర్గాలకు విద్యనందించాలని, విద్య ద్వారానే బలహీన వర్గాలు సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందుతాయని భావించిన వ్యక్తి పూలే అన్నారు. కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



నిజామాబాద్ : మహాత్మా జ్యోతిబా పూలే జయంతి వేడుకలను శనివారం ఘనంగా జరుపుకున్నారు. జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో దుబ్బలోని మున్నూరుకాపు కళ్యాణ మండపంలో పూలే జయంతి, అంతకుముందు వినాయక్‌నగర్‌లోని మహాత్మా జ్యోతిబా పూలే విగ్రహానికి అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ, కలెక్టర్ ఇలా త్రిపాఠి, మేయర్ ఉమారాణి, ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ దిలీప్‌కుమార్, బీసీ సంఘాల ప్రతినిధులు పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు.నర్సయ్య, ఆంజనేయులు,నరేందర్, రవీందర్ పాల్గొన్నారు.

**మోర్తాడ్:** బహుజనుల సంక్షేమం కోసం పోరాడిన మహనీయుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని ధర్మ సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు ఉమేష్ మహారాజ్ అన్నారు. శనివారం నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండలంలోని సీనియర్ బహుజన నాయకుల ఆధ్వర్యంలో మోర్తాడ్ మండల కేంద్రంలో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమేష్ మహారాజ్ మాట్లాడారు. జ్యోతిరావు పూలే తన జీవితంను బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి, వారి సంక్షేమానికి ఎంతగానో కృషి చేశారన్నారు. దళితులకు, మహిళలకు, బహుజనుల కోసం పాఠశాలలను స్థాపించిన మహనీయుడన్నారు. వారి పోరాటాలను స్ఫూర్తిగా తీసుకొని నేటి సమాజంలో మూఢనమ్మకాలను అజ్ఞానాలను అన్యాయాలపైన దోపిడిపైన తిరుగుబాటు పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కల్లెడ చిన్నయ్య, మామిడి రాజారెడ్డి, సుదర్శన్, అక్షయ్, రఘు, బోడ అలేఖ్య, మహారాణి, సుగుణ, విజయ కవిత రూప తదితరులు పాల్గొన్నారు.

**మోర్తాడ్:** నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గంలోని మోర్తాడ్ మండల కేంద్రంలో శనివారం మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను నిర్వహించారు. మోర్తాడ్ గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మోర్తాడ్ గ్రామ సర్పంచ్ బోగ ఆనంద్, ఉప సర్పంచ్ సామా శ్రీనివాస్, బాల్కొండ నియోజకవర్గ ముదిరాజ్ అధ్యక్షులు జక్కం అశోక్, గ్రామ పంచాయతీ సెక్రటరీ సైఫుద్దీన్, సంఘం అధ్యక్షులు మెండే నవీన్, వార్డు సభ్యులు అబ్దుల్లా గణేష్, సంఘం సభ్యులు అశోక్, అవినాష్, కాశీరాం, దాసు, శ్రీకాంత్, నర్సయ్య పాల్గొన్నారు.

**మాక్లూర్ :** మండలంలోని వివిధ గ్రామాలతో పాటు చిక్లీ గ్రామంలో సర్పంచ్ భూమన్న ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిబా పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. విద్య ద్వారానే సమాజంలో మార్పు సాధ్యమని ప్రతి విద్యార్థి పూలే ఆలోచనలను ఆచరనలో పెట్టాలని సూచించారు. పంచాయతీ సిబ్బంది, ఉపసర్పంచ్ సతీష్, నవీన్, కారోబార్, వార్డు మెంబర్ రాజు, సాయిలు, అబ్దుల్, సువర్ణ పాల్గొన్నారు.

**ఎడపల్లి:** జ్యోతిరావు పూలే ఒక గొప్ప మానవతావాది అని లోకల్ ఫోర్స్ వ్యవస్థాపక అధ్యక్షుడు డల్లా సురేష్ మహాజన్ అన్నారు. శనివారం నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండల వ్యాప్తంగా జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఎడపల్లి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్, అంబేడ్కర్ యువజన సంఘాల ఆధ్వర్యంలో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా స్మరించుకున్నారు. ఆయా గ్రామ పంచాయతీలలో సర్పంచులు, సెక్రటరీలు పాల్గొని పూలే సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అంటరానితనం, కుల వివక్షపై రాజీలేని పోరాటం చేసిన యోధుడు పూలే అని అన్నారు. మహిళా సాధికారిత, అణగారిన వర్గాల విద్యాభివృద్ధి కోసం పూలే చేసిన కృషి చిరస్మరణీయమని తెలంగాణ లోకల్ ఫోర్స్ వ్యవస్థాపక అధ్యక్షుడు డల్లా సురేష్ మహాజన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, యువజన సంఘాల ప్రతినిధులు, ఎమ్మార్పీఎస్ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

**హుజురాబాద్ :** సమాజంలో విద్య సమాన హక్కు అని, కులాలకు, మతాలకు అతీతంగా విద్య అందరికి అందివ్వాలని నినదించిన మహనీయులు పూలే దంపతులు అని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితెల ప్రణవ్ అన్నారు. శనివారం రోజున హుజురాబాద్ పట్టణంలో జ్యోతిరావుపూలే 200వ జయంతి కార్యక్రమాన్ని కమిటీ వారు నిర్వహించగా దానికి ముఖ్య అతిథిగా ప్రణవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ అంబేద్కర్ లాంటి వారు పూలే ఆశయాలను ఆదర్శంగా తీసుకుని వాటికి అనుగుణంగా పని చేశారని, రానున్న తరాలకు మహనీయులను స్మరించుకునేందుకు ఈ వేదికలు చాలా ఉపయోగపడతాయని అన్నారు. పిసిసి అబ్జర్వర్లు, హుజురాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ సుహాసిని, కౌన్సిలర్లు, పూలే జయంతి కమిటీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎస్‌బిఐ ఏటియం చోరి

ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట: ఎల్లారెడ్డిపేటలో శనివారం అర్ధరాత్రి దుండగులు ఏస్బీఐ హిటాచి ఏటీఎం మిషన్‌ను ఏకంగా పెకిలించి దొంగిలించిన ఘటన నెలకొంది.ఆరులక్షల అరవైవేలు అందులో ఉన్నాయని లైన్ మేజెజర్ రమేశ్ మీడియాకు సమాచారం ఉంది.అక్కపల్లి శివారులో ధ్వంసం అయిన మిషన్‌ను పోలీసులు గుర్తించారు.ఉదయం క్లూస్ టీం రంగంలోకి దిగింది.సంఘటన స్థలాన్ని జిల్లా ఎస్పీ మహేశ్‌గీతే పరిశీలించారు.ఆయన వెంట డీఎస్పీ నాగెంద్రచారి,సీఐ వెంకటేష్, రాహుల్‌రెడ్డి కేసునమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.పోలీసు స్టేషన్ కు కూతవేటు లోనే ఇలాంటి ఘటనకు పాల్పడటం జిల్లాలోనే హాట్‌టాపిక్‌గా మారింది.మరిన్ని వివరాలు పోలీసులు సేకరించే పనిలో ఉన్నారు.

## మహిళలను అవమానపరచకండి సారు..!

ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట : మండలంలోని పదిర గ్రామంలో డబుల్‌బెడ్రూం ఇళ్ళ ప్రొసిడింగ్‌లను సర్పంచ్ మణెమ్మకు సమాచారం ఇవ్వకపోవడం అవమానకరమని రాజన్నసిరిసిల్లా జిల్లా బీజేపి ప్రధానకార్యదర్శి పొన్నాల తిరుపతిరెడ్డి జిల్లా కాంగ్రెస్ ఇంచార్జ్ మహెందర్‌రెడ్డి తీరును ఆయన తప్పుబట్టారు.మీడియా ప్రకటనలో ఆయన మాట్లాడారు.ప్రభుత్వ ప్రొసిడింగ్‌లా అవి కాంగ్రెస్ ప్రొసిడింగ్‌ల అని విమర్శించారు. ప్రజలచేత ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులను అగౌరవపరచడం సమంకాదని పొన్నాలతిరుపతిరెడ్డి మండిపడ్డారు.

## చలివేంద్రం ప్రారంభం

ప్రజాపక్షం/కమ్మర్‌పల్లి : మండలంలోని ఆర్ ఆర్ నగర్ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో గురువారం చలివేంద్రంను సర్పంచ్ సుశీల సాయన్న ప్రారంభించి మాట్లాడారు. తాగు నీటి తాపాన్ని తప్పించేందుకు గ్రామసంక్షేమం సౌకర్యం కోసం ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## హిందూ సమాజం ఏకం కావాలి

### ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్

ప్రజాపక్షం/ఎడపల్లి: నిజామాబాద్ జిల్లా రెంజల్ మండలం త్రివేణి సంగమ క్షేత్రమైన కందకుర్తిలో నిర్మించిన శ్రీ కేశవ స్ఫూర్తి మందిరాన్ని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ సరసంఘచాలక్ మోహన్ భగవత్ అట్టహాసంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. కందకుర్తి చేరుకున్న మోహన్ భగవత్‌కు వేద పండితులు, నిర్వహకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. మందిర ప్రవేశం అనంతరం ఆయన భరతమాత చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. అనంతరం మందిర ప్రాంగణంలో ఏర్పాటు చేసిన హెడ్గేవార్ ఆర్ట్ గ్యాలరీని ఆయన ఆసక్తిగా పరిశీలించారు. డాక్టర్ హెడ్గేవార్ జీవిత విశేషాలు, సంఘ్ స్థాపన ప్రస్థానాన్ని ప్రతిబింబించేలా ఈ గ్యాలరీని తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మోహన్ భగవత్ ప్రసంగిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. 32ఏళ్ల క్రితం సరిగ్గా ఇదే రోజున ఈ మందిర నిర్మాణానికి విత్తనం పడిందని, నాగ్‌పూర్‌లో హెడ్గేవార్ స్మారకం ఉన్నప్పటికీ ఆయన పూర్వీకుల నివాసమైన కందకుర్తి మట్టిలో ప్రతి కణంలోనూ ఆయన స్ఫూర్తి నిండి ఉందన్నారు. హిందూ సమాజంలో భాషా, మత, ప్రాంతీయ బేదాల వల్ల ఏకత్వం కొరవడిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. భరతమాతను దాస్య శృంఖలాల నుంచి విముక్తి చేసేందుకు హెడ్గేవార్ ఐదుగురితో ప్రారంభించిన ఈ ప్రస్తానం నేడు మహావృక్షమైందని కొనియాడారు. ప్రతి ఒక్కరూ తమ కుటుంబ సభ్యులతో కలిసి ఈ స్ఫూర్తి వనాన్ని సందర్శించాలని, దీని వల్ల ఈ ప్రాంతానికి మరింత ప్రాముఖ్యత లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. హెడ్గేవార్ పూర్వీకుల గ్రామమైన కందకుర్తిని పుణ్యభూమిగా అభివర్ణించిన మోహన్ భగవత్, ఈ మందిరం రాబోయే తరాలకు దేశభక్తిని, సేవా భావాన్ని నూరిపోసే కేంద్రంగా నిలుస్తుందని ఆకాంక్షించారు. కేశవ స్ఫూర్తి మందిర కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్, నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్య నారాయణ, ఆర్మూర్, కామారెడ్డి ఎమ్మెల్యేలతో పాటు ఉమ్మడి జిల్లాకు చెందిన భారీ సంఖ్యలో ప్రజలు, స్వయం సేవకులు, రాజకీయ, సామాజిక రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు హాజరయ్యారు.

## జాన్కంపేట్‌లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

ప్రజాపక్షం/ఎడపల్లి: ఎడపల్లి మండలంలోని జాన్కంపేట్ గ్రామంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఖరీఫ్ సీజన్ కు సంబంధించి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను శనివారం సోసఽఐటీ పర్సన్ ఇన్‌ఛార్జి చైర్మన్ రమావతి, స్థానిక సర్పంచ్ సుంచనకోట అనురాధ కిషన్ గౌడ్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా రమావతి మాట్లాడుతూ.. రైతులు తాము పండించిన ధాన్యాన్ని కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధరను పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సోసైటీ మాజీ చైర్మన్‌లు నరేందర్, విజయ్ గౌడ్, ఉప సర్పంచ్ అగ్గు కృష్ణ, నాయకులు, రైతులు, సోసైటీ సెక్రెటరి గంగారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో అడక్షన్ ట్రీట్‌మెంట్ ఫెసిలిటి

### ప్రారంభించిన పోలీసు కమిషనర్

ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్ : ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి నిజామాబాద్‌లో అడక్షన్ ట్రీట్‌మెంట్ ఫెసిలిటి ని ప్రారంభించడం సంతోషకరమని, యువత డ్రగ్స్ బారిన పడకుండా జాగ్రత్త పడాలని, ఒకవేళ డ్రగ్స్ కు వ్యసనంగా మారితే, తగిన ట్రీట్‌మెంట్ తీసుకొని బయట పడాలని నిజామాబాద్ పోలీసు కమిషనర్ పి. సాయి చైతన్య అన్నారు. శనివారం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా అడక్షన్ ట్రీట్‌మెంట్ ఫెసిలిటి గదిని ప్రారంభించారు. గవర్నమెంట్ ఆసుపత్రి సూపరింటెండెంట్ శ్రీనివాస్, ఫోరెన్సిక్ డిపార్టుమెంట్ హెచ్‌ఓడి నాగమోహన్, నోడల్ ఆఫీసర్ డాక్టర్ రాజేందర్, సైక్రియాట్రిస్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ రాజశేఖర్, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తను పరామర్శించిన మేడపాటి

ప్రజాపక్షం/బోధన్: సాలూరా మండలం తగ్గెల్లి గ్రామానికి చెందిన బీజేపీ కార్యకర్త వీరేశం కి ఇటీవల జరిగిన ప్రమాదంలో గాయాలయ్యాయి. ఈ విషయం తెలుసుకున్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్ రెడ్డి శనివారం వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. వీరేశం ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని ధైర్యం చెప్పారు. ఆయన వెంట సాలూరా మండల అధ్యక్షులు గంగాధర్, సీనియర్ నాయకులు ప్రకాష్, సంగ్రామ్ పటేల్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేంద్రాల్లోనే రైతులకు గిట్టుబాటు ధర

### కమ్మర్‌పల్లి ఎఎంసి చైర్మన్ పాలెపు నర్సయ్య

ప్రజాపక్షం/మోర్తాడ్: కొనుగోలు కేంద్రాల్లేనే రైతులకు గిట్టుబాటు ధర లభిస్తుందని కమ్మర్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ పాలెపు నర్సయ్య అన్నారు. శనివారం నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండలంలోని వడ్యాట్, మోర్తాడ్, సుంకెట్ గ్రామాల్లో ఐకెపి ఆధ్వర్యంలో వరిధాన్యం కొనుగోలు ఏర్పాటు చేయగా స్థానిక సర్పంచులు, నాయకులతో కలిసి మార్కెట్ కమిటీ ఛైర్మన్ నర్సయ్య ప్రారంభించారు. ప్రభుత్వం చివరి గింజ వరకు ధాన్యాన్ని కొనుగోలు చేస్తుందని, ఈ కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ సుంకెట బుచ్చన్న, మూడు గ్రామాల సర్పంచులు, డైరెక్టలు మహిపాల్, నవీద్, రంజిత్, ఉప సర్పంచ్‌లు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముత్యాల రాములు, నాయకులు పుష్పాల అశోక్, నవీన్, జె.నాగభూషణం, ఐకెపి ఎపిఎం కుంట గంగాదర్, సీసీలు తడకల శ్రీనివాస్, మహేందర్, గాజుల శ్రీనివాస్, సంతోష్, ఆయా గ్రామాల మహిళా సమాఖ్య ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

## సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్ మృతి



ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్ : సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్ శనివారం అనారోగ్యంతో మృతి చెందారు. వీరు గత కొంతకాలంగా అనారోగ్య కారణాల రీత్య వైద్యం తీసుకుంటు శనివారం అనంతలోకాలకు చేరారు. నూర్జహాన్ మహిళా సాధికారతకు గ్రామ పంచాయతీ వర్కర్లు ఆశా వర్కర్లకు వారి డిమాండ్ల సాధనకు నిరంతరం పోరాటాలు నిర్వహించేవారు. వీరి అకాల మరణంతో కార్మిక వర్గానికి పెద్ద లోటు ఏర్పడిందని సిపిఎం నాయకులు ఒక మంచి నాయకురాలిని కోల్పోయామని అన్నారు.